


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 281 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




## మా పార్టీ బేస్ పెరిగింది..

## ఓటింగ్ శాతం పెరిగింది

**25 మునిసిపాలిటీలలో డిసైడింగ్ పార్టీ గా ఉన్నాం**

**చాలా ప్రాంతాల్లో వైస్ చైర్మన్‌గా గెలుస్తున్నాం**


**చాలా మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఉన్నాం**

హైదరాబాద్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు బైంసా, నారాయణపేట్‌లలో బీజేపీ జెండా ఎగురువేయడంపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. బైంసాలో తమ కార్యకర్తలను వేధించి, వందలు కేసులు పెట్టి జైలుకు పంపారని, అయినా ఇక్కడ విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. దీనిలో భాగంగా బైంసా ప్రజలకు రాంచందర్‌రావు ధన్యవాదాలు తెలియజేశారు. ' మా ఓటు శాతం భారీగా పెరిగింది. 25 మునిసిపాలిటీలలో డిసైడింగ్ పార్టీ గా ఉన్నాం. చాలా ప్రాంతాల్లో వైస్ చైర్మన్‌గా గెలుస్తున్నాం. చాలా మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఉన్నాం. ప్రతి చోటా మా ప్రాతినిధ్యం పెరిగింది మా పార్టీ బేస్ పెరిగింది. బీఆర్‌ఎస్ 43 నుంచి 27కు పడిపోయింది. 14 శాతం తగ్గింది. 550 వార్డులు నష్టపోయింది బీఆర్‌ఎస్. 70 గెలిచినా 2003తో పోలిస్తే కాంగ్రెస్‌కు చాలా - మిగతా3లో

# కాంగ్రెస్‌దే హవా!

- తెలంగాణలో మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలు
- 84 స్థానాల్లో కాంగ్రెస్ హవా
- రాష్ట్రంలో 105 మున్సిపాలిటీలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక పూర్తి
- మరో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా
- ఛైర్మన్ ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం



హైదరాబాద్

పురపీఠాలపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. 116 మున్సిపాలిటీల్లో 11చోట్ల ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా 84 చోట్ల పీఠాల్ని కైవసం చేసుకుంది. పూర్తి ఆధిక్యం ఉన్న పట్టణాల్లో ఏకపక్షంగా పురపాలికల్ని చేజిక్కించుకోగా బలం లేనిచోట ఎంఐఎం, ఇండిపెండెంట్లు, ఎక్స్‌అఫిషియో అస్త్రంతో మున్సిపాలిటీలను తమ ఖాతాలో వేసుకుంది. బీఆర్‌ఎస్ 17 పురపాలికల్ని దక్కించుకోగా బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీతో సరిపెట్టుకుంది. బీజేపీ మినహా ప్రధాన పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పీఠాల్ని ఇండిపెండెంట్లు కైవసం చేసుకున్నారు. పార్టీల ఎత్తుకు పైఎత్తులతో అనేక మున్సిపాలిటీల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పురపాలక ఎన్నికల ఫలితాల్లో మెజార్టీ వార్డుల్ని కైవసం చేసుకుని సత్తా చాటిన కాంగ్రెస్ ఛైర్‌పర్సన్, డిప్యూటీ ఛైర్‌పర్సన్ ఎన్నికలోనూ హవా కొనసాగించింది. 116 మున్సిపాలిటీలకు గానూ 11 పురపాలికల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడగా మిగిలిన వాటిలో 84 పీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంఐఎం, ఎక్స్‌అఫీషియో ఓటు సహా స్వతంత్రుల బలంతో పట్టణాలపై కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి మినహా అన్ని పురపీఠాల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 పురపాలికల్ని హస్తగతం చేసుకుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 10 మున్సిపాలిటీల్ని దక్కించుకుంది. - మిగతా3లో

# ఆత్మరక్షణలో గులాబీ దళం

- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..
- గులాబీ జెండా మళ్ళీ రెపరెపలాడుతుంది" అని ఆ పార్టీ అభ్యర్థులు, నేతలు చేసిన ప్రచారం క్షేత్రస్థాయిలో నీటి మూటగానే మిగిలిపోయింది.
- మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ సగానికి పైగా కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది
- బీఆర్‌ఎస్ కేవలం 770 వార్డులకే పరిమితం కావడం ఆ పార్టీ బలాన్ని గణనీయంగా తగ్గించినట్లయింది




హైదరాబాద్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భారత్ రాష్ట్ర సమితిని ఆత్మరక్షణలో పడేలా చేశాయి. "అధికార పక్షంపై వ్యతిరేకత ఉంది.. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. గులాబీ జెండా మళ్ళీ రెపరెపలాడుతుంది" అని ఆ పార్టీ అభ్యర్థులు, నేతలు చేసిన ప్రచారం క్షేత్రస్థాయిలో నీటి మూటగానే మిగిలిపోయింది. వెలువడిన ఫలితాలు బీఆర్‌ఎస్ వర్గాల్లో తీవ్ర నిరాశను మిగిల్చాయి.మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తన హవాను కొనసాగించగా, బీఆర్‌ఎస్ మాత్రం ద్వితీయ స్థానానికే పరిమితమైంది. మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ సగానికి పైగా కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. బీఆర్‌ఎస్ కేవలం 770 వార్డులకే పరిమితం కావడం ఆ పార్టీ బలాన్ని గణనీయంగా తగ్గించినట్లయింది. హైదరాబాద్ చుట్టుపక్కల మినహా రాష్ట్రవ్యాప్తంగా గులాబీ పార్టీ గ్రాఫ్ పడిపోవడం ఇప్పుడు - మిగతా3లో



## ప్రపంచం భారత్‌కు వస్తోంది

- ఇండియా ఏఐ సమ్మిట్‌పై ప్రధాని మోదీ
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికిన ప్రధాని మోదీ
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రారంభించనున్న ప్రధాని
- 'పలు రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు'

# సన్న వడ్లకు బోనస్ బకాయిలు విడుదల

**సన్న వడ్లకు బోనస్ బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం**

**సన్న వడ్లపై బోనస్ కోసం రూ.514.36 కోట్లు విడుదల**

**వానాకాలంలో సన్న వడ్లు అమ్మిన 2.17 లక్షల మంది రైతులకు బోనస్**



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీపి కబురు అందించింది. గత ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ వరి సన్న రకాల బోనస్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో సన్న రకాల వరి పంట సాగు చేసిన అన్నదాతలకు క్వింటాల్ ధరపై 500 రూపాయల బోనస్ కోసం 514.36 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక కేటాయింపులు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కీలకమైన పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా 2025-26 ఖరీఫ్ సీజన్‌లో సన్న రకాల వరి పంట సాగు చేసిన 2.17 లక్షల - మిగతా3లో

## దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు



- రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్
- మాదక ద్రవ్యాల రవాణాకు చెక్
- దేశమంతా సీసీ కెమెరాల అనుసంధానం
- ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- సరిహద్దుల్లో అధునాతన టెక్నాలజీ
- ఢిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి కీలక వ్యాఖ్యలు

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు

- 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు
- మహిళలకు ఆలయ ప్రవేశం అంశంపై సుప్రీం కోర్టు కీలక నిర్ణయం
- తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు



## పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు

- లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదని ఆరోపణలు
- పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దు



# 'ప్రపంచం భారత్‌కు వస్తోంది'



దిల్లీ వేదికగా జరగుతున్న 'ఏఐ-ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026' కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదకగా వారికి స్వాగతం పలికారు. ప్రపంచం ఇప్పుడు ఇండియాకు వస్తోందన్నారు. ఈ మెగా ఈవెంట్‌ను ప్రారంభించడానికి ముందు ఆయన ఎక్స్ లో పోస్టు చేశారు. ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ కోసం దేశ విదేశాల నుంచి ప్రతినిధులు రావడం ఎంతో గర్వకారణమన్నారు. 'ఏఐపై చర్చకు ప్రపంచాన్ని ఒకే వేదికపై తీసుకువస్తున్నాం. దిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం ప్రపంచ నలుమూలల వచ్చిన నాయకులు, పారిశ్రామిక వేత్తలు, ఇన్నోవేటర్లు, పాలసీ మేకర్లు, టెక్ నిపుణులను స్వాగతిస్తున్నా. ఇది మా దేశానికి గర్వకారణం. అలాగే భారత యువత సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ అభివృద్ధికి భారత్ సహకారాన్ని అందిస్తోందనడాన్ని ఈ సమ్మిట్ మరింత బలపరుస్తుంది' అని ప్రధాని మోదీ రాసుకొచ్చారు. ఏఐ ఇప్పటికే పలు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని ప్రధాని మోదీ అన్నారు. 'ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పాలన, పరిశ్రమలు వంటి రంగాల్లో మార్పులు వచ్చాయి. ఏఐ వినియోగం బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రపంచ స్థాయిలో చర్చలకు ఈ సమ్మిట్ దోహదపడుతుంది. ఈ సమ్మిట్ ఫలితాలు ప్రగతిశీల, వినూత్నమైన, అవకాశాల ఆధారిత భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడతాయని నేను విశ్వసిస్తున్నా. 1.4 బిలియన్ భారతీయుల వల్లే దేశం ఏఐ మార్పులో ముందంజలో ఉంది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టార్టప్ ఎకోసిస్టమ్, ఆధునిక పరిశోధనలు ఇవన్నీ ఏఐ పట్ల భారత్‌కు ఉన్న ఆశయం, బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**భారత్ మండపం వేదికగా ఏఐ ఎక్స్‌పో**

ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఏఐ ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ దిల్లీలోని మండపంలో జరగనుంది. ఈ సమ్మిట్‌తో పాటు 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో' కూడా జరుగుతుంది. దీనిని సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇది ఏఐ పాలసీ, ఇన్నోవేషన్, అమలు ఇలా అన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా రూపకల్పన చేశారు. 70,000 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో ఈ ఎక్స్‌పో ఉంటుంది. గ్లోబల్ టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాల పాల్గొనున్నాయి. ఈ ఎక్స్‌పోలో ఏఐ ఎకోసిస్టంలో అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని హైలైట్ చేస్తూ 13 దేశాల పెవిలియన్‌లను ఏర్పాటు చేశారు. పీపుల్-ప్లానెట్- ప్రోగ్రెస్ అనే మూడు ప్రధాన థీమ్‌లుగా ఈ ఎక్స్‌పోను విభజించారు. 300కి పైగా ఎగ్జిబిషన్ పెవిలియన్లు, ప్రత్యక్ష డెమో ప్రదర్శనలు ఉంటాయి. వ్యవసాయం నుంచి విద్య, ఆరోగ్యం వరకు వివిధ రంగాల్లో ఏఐ ఎలా ఉపయోగపడుతుందో ప్రత్యక్షంగా చూపించనున్నారు.

**స్టార్టప్‌లకు భారీ వేదిక**

600కి పైగా హై-పొటెన్షియల్ స్టార్టప్‌లు పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో చాలా వరకు వాస్తవ జీవితంలో ఉపయోగిస్తున్న ా× సొల్యూషన్లు ఉన్నాయి. 2.5 లక్షలకు పైగా సందర్శకులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో 500కు పైగా సెషన్స్, 3,250కి పైగా స్పీకర్లు , ప్యానెలిస్టులతో 500కు పైగా సెషన్లు నిర్వహించనున్నారు. ఏఐ గవర్నెన్స్ నుంచి ఇండస్ట్రీ అప్లికేషన్ల వరకు చర్చలు జరగనున్నాయి. ఏఐ ఇండియా ఇంపాక్ట్ గ్లోబల్ సౌత్‌లో జరగుతున్న తొలి అంతర్జాతీయ సమ్మిట్‌గా గుర్తింపు పొందింది. ఇక ఈ సమ్మిట్‌లో ఇండియా ఏఐ మిషన్ కింద 12 స్వదేశీ ఏఐ ఫౌండేషన్ నమూనాలను ఆవిష్కరించనున్నారు. భారత డేటాసెట్‌లపై శిక్షణ పొంది, దేశంలోని 22 అధికారిక భాషలకు అనుగుణంగా అభివృద్ధి చేశారు.

# పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. పార్లమెంట్ సజావుగా సాగడం లోక్‌సభలో విపక్షనేతకు ఇష్టం లేదని ఆరోపించారు. కొన్ని ఎన్జీఓలు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని రాహుల్‌కు భోదించాయని, అందుకే ఆయన సభను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. "రాహుల్ గాంధీకి సభ సజావుగా సాగడం ఇష్టం లేదు. అందుకే ఆయన సభలో సమస్యలను సృష్టించడంపై ఆసక్తి చూపిస్తున్నారు. కాంగ్రెస్‌కు మంచి రోజులు వస్తాయని రాహుల్ గాంధీకి కొన్ని ఎన్జీఓలు బోధించాయి. కానీ వారికి ఎప్పటికీ మంచి రోజులు రావు. తదుపరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సీట్ల సంఖ్య మరింత తగ్గుతుంది. ప్రతిపక్షాలు సభను అడ్డుకోవడంపై పాలక కూటమికి (ఎన్డీఏ) ఎటువంటి సమస్య లేదు. ఎందుకంటే సభలో పరిస్థితిని చక్కదిద్దడానికి నేను అనేక ప్రయత్నాలు చేశాను. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్, మరికొంత మంది నేతలతో సభ సజావుగా జరగడం గురించి మాట్లాడాను." అని కిరణ్ రిజిజు తెలిపారు.

**విపక్ష పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవు : కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

ప్రతిపక్షాల పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దని కాంగ్రెస్‌పై ఒత్తిడి ఉందని తెలిపారు. "చిన్న పార్టీలు తమకు కేటాయించిన సమయాన్ని పార్లమెంట్‌లో ఉపయోగించుకోలేకపోతున్నాయి. అందుకే అవి రాహుల్ గాంధీపై అసంతృప్తిగా ఉన్నాయి. చిన్న పార్టీల్లో కొన్ని స్పీకర్‌పై విపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై సంతకం కూడా చేయలేదు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు సభ సజావుగా పనిచేయాలని కోరుకుంటున్నామని నాకు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓడిపోవడంతో నిరాశలో కూరుకుపోయింది." అని రిజిజు వ్యాఖ్యానించారు.

**వాడీవేడీగా బడ్జెట్ సమావేశాలు**

గత నెల (జనవరి) 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అయితే ఈ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా సాగాయి. సభలో గందరగోళం నెలకొనడంతో లోక్‌సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు మండిపడ్డారు.

**సభను కుదిపేసిన ఆర్మీ మాజీ చీఫ్ బుక్ అంశం**

ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకాన్ని సభలోకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకొచ్చారు. అలాగే సభలో ఈ బుక్‌లోని అంశాలకు ప్రస్తావించారు. ప్రధాని మోదీకి సైతం ఈ పుస్తకాన్ని అందిస్తానని రాహుల్ తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ భగ్గుమంది. లోక్‌సభలో రాహుల్ తీరుపై మండిపడింది. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాహుల్‌ను మాట్లాడనివ్వాలని వెల్‌లోకి కాంగ్రెస్ సహా ప్రతిపక్ష సభ్యులు దూసుకెళ్లారు. ఈ క్రమంలో కొందరు స్పీకర్‌పై కాగితాలు విసిరారు. దీంతో ఎనిమిది మంది విపక్ష ఎంపీలను పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

**స్పీకర్ అవిశ్వాస తీర్మానం**

సభలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, 8 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేయడం వంటి కారణాలతో విపక్షాలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. సభను నిర్వహించడంలో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగబద్ధ కార్యాలయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించాయి. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ తదితర పార్టీలకు చెందిన 118 మంది ఎంపీలు ఈ అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేశారు.

# దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు



డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన 'సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్'ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అంతర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. దిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. "రాబోయే కొద్ది నెలల్లోనే కొత్త 'జాతీయ భద్రతా నిర్మాణాన్ని' ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇందుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీటీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి 'ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్' ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది" అని షా అన్నారు.

**సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత**

కేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. "దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయాలను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు" అని తెలిపారు. అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. "నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31, 2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజయం." అని అన్నారు.

**భద్రతకు స్వర్ణయుగం**

గత 12 ఏళ్ల కాలాన్ని (2014 నుంచి 2026 వరకు) భారత అంతర్గత భద్రత చరిత్రలో 'స్వర్ణయుగం'గా అమిత్ షా అభివర్ణించారు. "2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి, మావోయిస్టు హింస అనే మూడు ప్రధాన సమస్యలు వేధించేవి. ఈ మూడు సమస్యలు 3-4 దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించాయి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు మారాయి. కశ్మీర్, ఈశాన్య భారతం, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం తగ్గింది. ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహితంగా మారే రోజు ఎంతో దూరంలో లేదు" అని వివరించారు.

**ఈశాన్యంలో శాంతి పవనాలు**

ఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. "అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం" అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. "రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడం పైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. పోలీసులకు, దర్యాప్తు సంస్థలకు దీనిపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూరుస్తున్నాం" అని చెప్పారు.

**దిల్లీ పోలీసులకు ప్రశంసలు**

దేశ రాజధాని రక్షణలో దిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. "పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, దిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను సమన్వయంతో, నిరంతర కృషితో అధిగమిస్తాం" అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు

కేరళలోని శబరిమల ఆలయంతో సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును విచారించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ విచారణను ధర్మాసనం ఏప్రిల్ 7న ప్రారంభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఇది ఏప్రిల్ 22 నాటికి ముగిసే అవకాశం ఉందని పేర్కొంది. మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమలతో పాటు మసీదులు, దర్గాలోకి మహిళల ప్రవేశంపై కూడా విచారించనుంది. అలాగే ఇతరులను పెళ్లి చేసుకున్న పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవండ వంటి అంశాలపై పరిగణనలోకి తీసుకుంది. అయితే నిర్ణయించిన షెడ్యూల్‌కు కట్టుబడి ఉండాలని అన్ని పక్షాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటు చేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని తెలిపారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు వెల్లడించారు.

**విచారణ పూర్తి షెడ్యూల్**

సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం, దర్మాసనం ఏప్రిల్ 7న ఉదయం 10:30 గంటలకు విచారణను ప్రారంభిస్తుంది.

ఏప్రిల్ 7 నుంచి 9 వరకు రివ్యూ పిటిషనర్ల వాదనలు

ఏప్రిల్ 14 నుంచి 16: రివ్యూ వ్యతిరేక పక్షాల వాదనలు

ఏప్రిల్ 21: రీజాయిండర్ సమర్పణలు

ఏప్రిల్ 22: అమికస్ కురియే తుది వాదనలు

నోడల్ కౌన్సిల్లు అండ్ అమికస్ నియామకాలు

2018 శబరిమల తీర్పు సమీక్షించాలనే మద్దతుదారుల తరఫున నోడల్ న్యాయవాదిగా కృష్ణ కుమార్ సింగ్‌ను, వ్యతిరేక పక్షాల తరఫున శాశ్వతి పారిని ధర్మాసనం నియమించింది. అమికస్ కురియేగా సీనియర్ అడ్వకేట్ కే పరమేశ్వర్, సహాయకుడిగా శివం సింగ్ నియమితులయ్యారు. 2018 శబరిమల తీర్పును సమీక్షించాలనే పటిషన్లకు కేంద్ర ప్రభుత్వ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మద్దతు తెలిపారు. అన్ని వయస్సుల మహిళలకు ప్రవేశం అనుమతించిన తీర్పును మళ్లీ పరిశీలించాలని సూచించారు. 2018లో శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని రద్దు చేస్తూ ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ ఆచారం లింగ వివక్షగా పేర్కొంది. అయితే ఈ తీర్పుపై భారీ నిరసనలు జరిగాయి. తీర్పును సమీక్షించాలంటూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ కేసును 2019లో 9మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి రిఫర్ చేసింది. 2020 మే 11న రివ్యూ పిటిషన్ల దశలో కూడా న్యాయపరమైన ప్రశ్నలను ప్రధాన ధర్మాసనానికి పంపించే అధికారం కోర్టుకు ఉంటుందని స్పష్టం చేసింది.

**ధర్మాసనం ముందున్న కీలక ప్రశ్నలు**

ఇక 2020లో రూపొందించిన ఏడు ప్రధాన న్యాయపరమైన ప్రశ్నల ఆధారంగానే ప్రస్తుత విచారణ సాగనుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు పరిధి ఎంత? ఆర్టికల్ 25 వ్యక్తిగత హక్కులు, ఆర్టికల్ 26 మత సంస్థల హక్కులు మధ్య సంబంధం ఏంటి? వంటి ప్రశ్నలను ధర్మాసనం పరిశీలించనుంది. అలాగే మత సమూహానికి చెందని వ్యక్తి పిల్ ద్వారా ఆచారాలను ప్రశ్నించవచ్చా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

## యక్షగానంలో దుమ్మురేపిన దివ్యాంగ బాలలు

ఆంధ్రప్రదేశ్‌లో కూచిపూడి, తెలంగాణలో చిందు భాగవతం లాగే కర్ణాటకలో యక్షగానం ఫేమస్. విశేషం ఏమిటంటే, యక్షగానం ప్రదర్శనలో పురుషులే భాగమవుతారు. స్టేజీపైకి వచ్చి యక్షగానం ప్రదర్శన ఇచ్చేందుకు ఒక్కో కళాకారుడు ఏళ్ల తరబడి శ్రమిస్తుంటాడు. కానీ కొందరు దివ్యాంగ బాలురు కేవలం 6 నెలల శిక్షణతో స్టేజీపై దుమ్మురేపారు. నటన, భావోద్వేగం, పాత్రలకు తగిన ముఖ కవళికలు, ఆకట్టుకునే ఆహార్యంతో భళా అనిపించారు. శిక్షణ, అవకాశం లభిస్తే ఏ కళారూపంలోనైనా తాము రాణించగలరని చాటి చెప్పారు. మంగళూరుకు చెందిన దివ్యాంగ బాలల కళా నైపుణ్యంపై కథనమిది. మంగళూరు నగరంలోని శక్తినగర్‌లో సానిధ్య స్పెషల్ చిల్డ్రన్స్ స్కూల్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. ఇందులో ఎంతోమంది దివ్యాంగ బాల, బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ విద్యాసంస్థలో విద్యార్థులకు చదువుతో పాటు డ్యాన్సింగ్, సింగింగ్, పెయింటింగ్ లాంటి కళలు, స్వయం ఉపాధి పనులనూ నేర్పిస్తుంటారు. సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం సందర్భంగా ఏటా మంగళూరు నగరంలోని అతిపెద్ద కద్రి పార్కులో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. వీటిని చూసేందుకు యావత్ నగరం నుంచి ప్రజలు తరలి వస్తుంటారు. ఈసారి వార్షికోత్సవం కోసం కొన్ని నెలలు ముందు నుంచే పిల్లలకు వివిధ కళారూపాలలో ట్రైనింగ్ ఇచ్చారు. పిల్లలు యక్షగానం నేర్చుకోవడం చాలా టఫ్. అందుకే ఆరు నెలల ముందు నుంచే ఈవిభాగంలో 15 మంది బాలురకు ట్రైనింగ్‌ను మొదలుపెట్టారు. ఈసారి కద్రి పార్కులో నిర్వహించిన సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవంలో దివ్యాంగ బాలురు ప్రదర్శించిన యక్షగానం అందరినీ ఆకట్టుకుంది. 'వరాహ అవతారం' అనే పురాణ గాథపై బాలురు ఇచ్చిన యక్షగానం ప్రదర్శన అందరి మన్ననలు అందుకుంది. భూదేవిని రక్షించేందుకు విష్ణుమూర్తి ధరించే వరాహ అవతారమే ఈ పురాణ గాథలోని ముఖ్యాంశం. శ్రీమహావిష్ణువు ధరించిన పది ప్రధాన అవతారాలలో వరాహ అవతారం మూడోది. దీనిపై యక్షగానం ప్రదర్శన కోసం ముందుగానే సానిధ్య ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు డైలాగ్‌లను కళాకారులతో చెప్పించి, ప్రత్యేక స్టూడియోలో వాటిని రికార్డు చేయించారు. ఆ రికార్డెడ్ డైలాగ్‌లను కద్రి పార్కులో ఏర్పాటు చేసిన స్టేజీపై ప్రదర్శించారు. ఈ డైలాగ్‌లకు అనుగుణంగా దివ్యాంగ బాలలు అద్భుతంగా జీవకళ ఉట్టిపడేలా భావ వ్యక్తీకరణ చేశారు. వారి ముఖ కవళికలు, కాళ్ల కదలికలు, ఆహార్యం, భావోద్వేగాలను వ్యక్తం చేసిన తీరు వీక్షకుల మనసులను హత్తుకుంది. యక్షగానంలో తమకు కేటాయించిన పాత్రల్లో ఆ బాలలు జీవించిపోయారు. రికార్డెడ్ సౌండ్‌లను వింటూ ఆ పిల్లలు నటిస్తున్నారు అంటే వీక్షకులు ఎవరూ నమ్మలేకపోయారు. అంతగా పాత్రల్లో దివ్యాంగ బాలలు ఇమిడిపోయారు. ఈ యక్షగాన కళారూపం ప్రదర్శనకు కద్రి ఏరియాకు చెందిన కళాకారుడు శరత్ కుమార్ కద్రి దర్శకత్వం వహించారు. సహాయ దర్శకుడిగా సుజీత్ కుమార్ వ్యవహరించారు.

**ఇదే తొలిసారేం కాదు**

సానిధ్య ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలలు యక్షగాన ప్రదర్శన ఇవ్వడం ఇదే తొలిసారేం కాదు. గత 12 ఏళ్లుగా వాళ్లు ఈ క్లిష్టమైన నృత్య కళా విభాగంలో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇంతకుముందు గురుదక్షిణ, దేవీ మహత్యం, భక్త ప్రహ్లాద, జాంబవతీ కళ్యాణం, భస్మాసుర మోహిని, లంకా దహనం, శ్రీకృష్ణ జన్మ - కంస వధ, శ్వేతకుమార చరిత్ర, జటాయు మోక్షం, మహిషి మోక్షం, నాగాస్త్ర కుంభకర్ణ కలగ వంటి పురాణ గాథలపై ఈ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన బాలలు ప్రదర్శనలిచ్చారు. సానిధ్య ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలల యక్షగాన ప్రదర్శనలు కద్రి పార్కుకే పరిమితం కాలేదు. వారు రాష్ట్ర రాజధాని బెంగళూరులోని విధాన సౌధ, సుత్తూరు మఠంలలోనూ ప్రదర్శనలిచ్చి ప్రశంసలను అందుకున్నారు. కేవలం 3 నుంచి ఆరు నెలల్లోనే ఏ అంశంపై అయినా యక్షగానాన్ని ప్రదర్శించేలా సిద్ధం కావడం ఈ ఇన్‌స్టిట్యూట్ దివ్యాంగ బాలల ప్రతిభ, అంకితభావాలకు నిదర్శనం.

**'డైలాగ్స్‌ను వింటూ అద్భుతంగా ప్రదర్శన'**

'మేం చాలా ఏళ్లుగా కద్రి పార్క్‌లో సానిధ్య ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నాం. మా కల్చరల్ కార్యక్రమాల్లో యక్షగానం అనేది ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటుంది. ఈ సంవత్సరం మా ఇన్‌స్టిట్యూట్ పిల్లలు 'వరాహావతారం' అనే అంశంపై యక్షగానాన్ని ప్రదర్శించారు. కళాకారులతో రికార్డ్ చేయించిన డైలాగ్స్‌ను వింటూ, బాలలు స్టేజీపై ప్రదర్శన ఇచ్చారు. ఆ డైలాగ్స్‌ను మా పిల్లలే స్టేజీపై లైవ్‌గా చెప్పారని చాలామంది అనుకున్నారు. అంత అద్భుతంగా మా వాళ్లు నటించారు. ఆరు నెలల శిక్షణ వల్లే పిల్లలు ఇంత అద్భుతంగా ప్రదర్శన ఇవ్వగలిగారు'

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**

ప్రజాస్వామ్య బద్దంగా నిర్వహించిన ఎన్నికలను అధికార పార్టీ అపహాస్యం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. ఈనెల 11వ తేదీన జరిగిన సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఉమ్మడి అభ్యర్థులతో పాటు సిపిఐ పార్టీ నాయకులతో కలసి ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రామకృష్ణాపూర్ చరిత్రలో ఈరోజు దుర్దినమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన వార్డు కౌన్సిలర్ లు క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ప్రమాణ స్వీకారం చేసి మున్సిపల్ చైర్ పర్సన్ ను ఎన్నుకోకుండా తమ అధికారాన్ని వినియోగించి పోలీసు వారితో మమ్మల్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మోసపూరిత హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు అసహ్యించుకుంటున్నారని సింగరేణి చరిత్రలో ఈరోజు రామకృష్ణాపూర్ లో జరిగిన సంఘటన ఒక మాయని మచ్చగా మిగిలిపోతుందని అన్నారు. మంగళవారం జరగబోయే





ప్రమాణస్వీకారాన్ని కూడా అడ్డుకుంటారని అనుమానంతో ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ కు అదేవిధంగా జిల్లా కలెక్టర్ కు,ఎన్నికల అధికారికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వనున్నట్టు, అదేవిధంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వినతి పత్రం సమర్పిస్తారని తెలిపారు. రాబోయే రోజులలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ...అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన వార్డు కౌన్సిలర్లను ప్రమాణ స్వీకారానికి వెళ్లకుండా పోలీసుల ద్వారా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనని అన్నారు,ముందుగానే 5కార్లు నెంబర్లతో సహా అనుమతి తీసుకున్నప్పటికీ కూడా లోనికి పంపించకుండా నడిచి వెళ్లాలని ఎన్నుకోబడిన వార్డు కౌన్సిలర్లను కారులో నుండి దింపెయ్యడం జరిగింది, కానీ ఎటువంటి అనుమతి లేకుండా సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలను మున్సిపల్ కార్యాలయం వద్ద ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన నాయకులను అడ్డుకుంటే ప్రజాస్వామ్య బద్ధంగానే ఎదుర్కొంటామని తెలిపారు. నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపద్యం నడుమ సమావేశం నిర్వహణకు కోరం లేక పోవడంతో ఎన్నికల అధికారి సమావేశాన్ని మంగళవారానికి వాయిదా వేశారు. దీంతో క్యాతనపల్లి మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకున్న పరిస్థితిపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు,క్యాతన్ పల్లి ఎన్నికల అధికారి సతీష్ కుమార్ శర్మ లకు సీపీఐ, బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

# దక్షిణ తెలంగాణ ప్రాంతానికి మహర్దశ

**హైదరాబాద్ :** దక్షిణ తెలంగాణ ప్రాంతానికి మహర్దశ పట్టనుంది. రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వికారాబాద్- కృష్ణా రైల్వే లైన్ ప్రాజెక్టుపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ లైన్‌కు సంబంధించిన డీపీఆర్ తాజాగా రైల్వే బోర్డుకు చేరింది. ఈ మేరకు అధికారులు కసరత్తు మె?దలు పెట్టారు. తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్. త్వరలోనే కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. వికారాబాద్- కృష్ణా ప్రతిపాదిత రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక తాజాగా రైల్వేబోర్డుకు చేరింది. దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టును కీలకంగా భావిస్తున్నారు. రూ.2,750 కోట్ల అంచనా వ్యయంతో 130.28 కిమీ మేర దీన్ని రూపొందించారు. రైల్వేబోర్డు అనుమతి లభిస్తే ఈ ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కుతుంది. వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఎలైన్‌మెంట్ మార్పుచేర్పులతో ఖరారైంది. తొలుత దీనిని 120 కిమీ దూరం ఉంటే.. ఎలైన్‌మెంట్ మారాక 130.28 కి.మీ వరకు పెరిగింది. నిర్మాణ వ్యయం, భూసేకరణ ఖర్చులు కలిపితే అయ్యే మొత్తం ఖర్చు, వచ్చే రాబడి మధ్య చాలా అంతరం ఉందని, ఈ ప్రాజెక్టు లాభసాటి కాదని ముందుగా కేంద్రం అభ్యంతరం తెలిపింది. అయితే దక్షిణ తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని రాష్ట్రం చెబుతోంది. ఈ మేరకు ప్రాజెక్టు చేపట్టాలని కేంద్రాన్ని విన్నవించింది. కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో భూసేకరణకయ్యే మొత్తం వ్యయాన్ని భరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇదే విషయాన్ని కేంద్రానికి స్పష్టం చేసింది. ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇటీవల కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఈ మార్గంలోని టేకల్‌కోడ్‌లో లైమ్ స్టోన్ నిక్షేపాలను గుర్తించామని తెలిపారు. దాంతో పాటు అలాగే సిమెంట్, జౌళి పరిశ్రమల కేంద్రంగా ఈ మార్గాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు వివరించారు. తెలంగాణలో మరో కొత్త హైవే అందుబాటులోకి రానుంది. మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దు గుడబెళ్లూరు వరకు చేపట్టనున్న 4 లైన్ల జాతీయ రహదారి ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిధుల విడుదలకు పచ్చజెండా ఊపింది. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ కేంద్ర కేబినెట్ భేటీ ముగిసింది. ఈ భేటీలో మహబూబ్‌నగర్- గుడబెళ్లూరు 4 లైన్ల హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిధుల చేసేందుకు గ్రీన్ సిగ్నల్



ఇచ్చారు. మొత్తంగా రూ. 1.60 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపారు. ఇక మహబూబ్‌నగర్- గుడబెళ్లూరు ప్రాజెక్టు హైదరాబాద్ - గోవా ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా ఉంది. దీనివల్ల హైదరాబాద్ నుంచి రాయచూర్, మంత్రాలయం, మరియు గోవా వెళ్లే ప్రయాణికులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. రూ.3,175 కోట్ల వ్యయంతో 80.01 కిలోమీటర్లు హ్యామ్ విధానంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఈ ప్రాజెక్టు చేపట్టనుంది. ఈ రహదారి మహబూబ్‌నగర్ నుంచి మొదలై.. దేవరకద్ర, మరికల్, మఖ్తల్, మాగనూరు మీదుగా గూడెబల్లూరు ( రాయచూర్ సరిహద్దు) వరకు సాగుతుంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండటానికి మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మఖ్తల్, మరియు మాగనూరు పట్టణాల వద్ద ప్రత్యేకంగా బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 2 లైన్ల రోడ్డును 4 లైన్లుగా మార్చడం వల్ల ప్రయాణ సమయం దాదాపు 1.5 గంటలు తగ్గుతుంది. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఆర్థిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుంది. హైదరాబాద్ నుంచి గోవా వెళ్లే వారికి ఇది అత్యంత వేగవంతమైన మార్గంగా మారుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగా.. టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. భూసేకరణకు సంబంధించిన నష్టపరిహారం చెల్లింపులు కూడా జరుగుతున్నాయి. ఇక రాష్ట్రంలో మరికొన్ని రోడ్డు ప్రాజెక్టులు కూడా ప్రారంభ దశలో ఉన్నాయి. మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయి. శ్రీశైలం ఆలయానికి దగ్గరగా ఈ కారిడార్ నిర్మించనున్నారు. దీంతో శ్రీశైలం వెళ్లే వారికి సమయంతో పాటు దూరం తగ్గనుంది. అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ అందించారు. ప్రతిపాదిత కొత్త రైలు లైన్ వికారాబాద్ నుంచి కృష్ణా జంక్షన్ వరకు ఉంది. రైల్వేబోర్డు నుంచి ఆమోదం లభించి.. ప్రాజెక్టు కార్యరూపం దాలిస్తే తెలంగాణలోని పరిగి, కొడంగల్, మక్తల్, నారాయణపేట వంటి ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. అక్కడ పండించే ధాన్యం, పత్తి, మిర్చి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, ఎరువుల సరఫరాతో పాటు సిమెంటు, గ్రానైట్ రవాణాతో పారిశ్రామిక అభివృద్ధికి, కొత్త పెట్టుబడులకు చాలా అవకాశం ఉంటుంది. మె?త్తంగా దక్షిణ తెలంగాణకు మహర్దశ పట్టడంతో పాటు రూపురేఖలు మారిపోతాయి.

# కొత్త సమీకరణాలకు తెర లేపిన కమలం

**హైదరాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. ప్రధానంగా భారతీయ జనతా పార్టీ సాధించిన ప్రగతి ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతుండగా, క్షేత్రస్థాయిలో ఇంకా ఎదుర్కోవాల్సిన సవాళ్లను కూడా స్పష్టం చేస్తోంది. గతంతో పోలిస్తే ఓట్ల శాతం, సీట్ల సంఖ్య గణనీయంగా పెరగడం ద్వారా కమలనాథులు తమ పట్టును నిరూపించుకున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ తన బలాన్ని చాటుకోగా, దక్షిణాది జిల్లాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అతిపెద్ద విజయం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో బీజేపీ ఇక్కడ చరిత్ర సృష్టించింది. గతంలో కేవలం 13 స్థానాలకే పరిమితమైన పార్టీ, ఈసారి ఏకంగా 30 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీల మద్దతుతో మేయర్ పీఠాన్ని దక్కించుకునే దిశగా అడుగులు వేస్తోంది. బండి సంజయ్ తన కంచుకోటలో సత్తా చాటడం పార్టీకి జాతీయ స్థాయిలోనూ గుర్తింపునిచ్చింది. రాష్ట్రంలోని ఆరు ప్రధాన కార్పొరేషన్లలో మహబూబ్‌నగర్ మినహా బీజేపీ, బీఆర్ఎస్ కంటే మెరుగైన ఫలితాలు సాధించడం విశేషం. ఈ ఆరు కార్పొరేషన్లలోని 354 డివిజన్లకు గాను బీజేపీ 69 స్థానాలు గెలుచుకోగా, బీఆర్ఎస్ 48 స్థానాలకే పరిమితమైంది. ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ కంటే బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకోవడం ఆసక్తికరంగా మారింది. బీజేపీ గత ఎన్నికలతో పోలిస్తే తన గ్రాఫ్‌ను గణనీయంగా పెంచుకుంది. గతంలో 239 వార్డుల్లో గెలిచిన బీజేపీ, ఈసారి సుమారు 350 వార్డుల్లో విజయం సాధించింది. గత ఎన్నికల్లో 13 శాతంగా ఉన్న ఓట్ల శాతం, ఈసారి 20 శాతానికి పైగా



పెరిగింది. గతంలో ఆమన్‌గల్, మక్తల్‌కే పరిమితమైన చైర్మన్ పదవులు, ఈసారి ఆదిలాబాద్, నారాయణపేట, మెట్‌పల్లి, రాయికల్ వంటి చోట్ల దక్కించుకునే అవకాశం ఏర్పడింది. పార్టీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, వారి నియోజకవర్గాల్లో ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఆదిలాబాద్ లో పాయల్ శంకర్ ఆధ్వర్యంలో 49 వార్డుల్లో 21 స్థానాలు గెలిచి, ఎక్స్-అఫీషియో సభ్యుల మద్దతుతో చైర్మన్ పీఠానికి చేరువయ్యారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే కె.వెంకటరమణారెడ్డి తన పట్టు నిలుపుకున్నారు. 18 స్థానాలు సాధించారు. నిర్మల్ లో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలో 13 స్థానాలకే పరిమితం కావడం కొంత నిరాశ కలిగించింది. ఆర్మూర్, భైంసా, సిర్పూర్‌లలో పార్టీ ఆశించిన స్థాయిలో సీట్లు సాధించలేకపోయింది.

## కాంగ్రెస్‌దే హవా!

-మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5 మున్సిపాలిటీల్ని చేజిక్కుంది. 2చోట్ల కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడింటికి ఏడు మున్సిపాలిటీల్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 9 పురపాలికల్ని దక్కించుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 మున్సిపాలిటీలు దక్కించుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 10 పురపీఠాల్ని చేజిక్కుంచుకుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఏడింటికి ఏడు పురపాలికల్ని కైవసం చేసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆరింటిలో పాగా వేసింది.

**17 మున్సిపాలను దక్కించుకున్న బీఆర్ఎస్**

బీఆర్ఎస్ 17 పుర పీఠాల్ని దక్కించుకుంది. గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, జిన్నారం, ఆలంపూర్, అయిజ, మూడు చింతలపల్లి, ఎల్లంపేట, దుబ్బాక, రాయికల్, ఆసిఫాబాద్, తిరుమలగిరి, గజ్వేల్, చేర్యాల, జమ్మికుంట, సిరిసిల్ల, తూప్రాన్ పురపాలికల్లో గులాబీ జెండా ఎగురవేసింది. బీజేపీ నారాయణపేట మున్సిపాలిటీని దక్కించుకోగా ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ వడ్డేపల్లి మున్సిపాలిటీని చేజిక్కుంచుకుంది. పార్టీల మద్దతుతో భైంసా, ఆదిలాబాద్ పురపాలికను స్వతంత్రులు కైవసం చేసుకున్నారు. అంతకుముందు పాలకవర్గాలు కొలువుదీరడంతో కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. నాటకీయ పరిణామాల మధ్య ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, కేతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పురపాలికల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. తొర్రూరు మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల తోపులాట జరిగింది. దీంతో పోలీసులు ఇరువర్గాల నేతలను అడ్డుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి పీఏపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ వద్ద పోటాపోటీగా నినాదాలు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రసాభాస నెలకొంది. సిరిసిల్ల వైస్‌ఛైర్మన్‌గా బుర్రా నారాయణ పేరును మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. సీల్డ్ కవర్‌లో బుర్రా నారాయణ పేరు లేకపోవడంతో బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహానికి గురయ్యారు. సీల్డ్‌కవర్‌లో ఛైర్మన్‌గా కళాచక్రపాణి, వైస్‌ఛైర్మన్‌గా సందీప్ పేర్లు ఉన్నట్లు సమాచారం అందడంతో శ్రేణులు ఆందోళనకు దిగాయి.

**11 మున్సిపాలిటీలు వాయిదా**

పలు కారణాల వల్ల ఈరోజు 11 మున్సిపాలిటీల్లో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎన్నిక వాయిదా పడింది. ఇందులో ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్‌నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్, జనగామ, తొర్రూరు పట్టణాలు ఉన్నాయి. పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

## సన్న వడ్లకు బోనస్ బకాయిలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

**పంటల సాగును ప్రోత్సహించేందుకు**

ఈ నిధుల విడుదలతో పాటు పౌరసరఫరాల సంస్థ వరి బోనస్ కోసం ఇప్పటికే 1939.58 కోట్ల రూపాయలు ప్రాసెస్ చేసి అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వనరులు పుష్కలంగా ఉండటం, కీలక వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చే క్రమంలో పంట సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరి ఒక క్వింటా ధరపై 500 రూపాయలు అదనపు బోనస్ ఇస్తుండటంతో సన్న రకాల సాగు గణనీయంగా పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ఏ" గ్రేడు ధాన్యం క్వింటాల్ కనీస మద్దతు ధర 2,389 రూపాయలు కంటే బోనస్ 500 రూపాయలు అదనం. ఈ పెండింగ్ బకాయిలు చెల్లించడం వల్ల రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు రైతుల కృషికి తగిన ప్రతిఫలం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం అంకితభావం మరింత బలపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

**ప్రజల సంక్షేమమే ధ్యేయం**

రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. సంఖ్యకు పరిమితం చేయకుండా అర్హులైన వారందరికీ తమ ప్రభుత్వం రేషన్ కార్డులు అందజేసిందని పేర్కొన్నారు. జనాభాలో 85శాతం మందికి రేషన్ కార్డులు ఇచ్చి వారికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఇంకా ఎవరైన అర్హత ఉన్నవారు ఉన్నట్లయితే వారికి కూడా ఇస్తామన్నారు. ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం లాంటివి అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు.

## మా పార్టీ బేస్ పెరిగింది.. ఓటింగ్ శాతం పెరిగింది

-మొదటిపేజీ తరువాయి



తక్కువ స్థానాలు వచ్చాయి. రూలింగ్ పార్టీకి ఆశించిన ఫలితాలు రాలేదు. తెలంగాణ హిస్టరీలో మొదటి సారి మునిసిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ గెలుచుకుంది. తెలంగాణ ప్రజలకు, బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపుతున్న. ఎలాంటి పొత్తు లేకుండా మా సొంతంగా కరీంనగర్ మేయర్ స్థానాన్ని గెలిచాం. నిజామాబాద్‌లో మాది సింగిల్ లార్జెస్ట్ పార్టీ అరవింద్, రాకేష్, ధన్పాల్ సూర్యనారాయణ కష్టపడి పని చేశారు. మజ్లిస్ పార్టీ ఓట్లు ఎలా పెరుగుతున్నాయి. బీజేపీ ఎక్కడ వస్తుందో అక్కడ ఈ రెండు పార్టీలు ఎంఐఎం తో కలిసి మేయర్, చైర్మన్ రాకుండా చేశాయి. ఈ మూడు పార్టీల మధ్య ఉన్న దానికి ఏం పేరు ఇవ్వాలి. ప్రజలే వీరి మధ్య సంబంధం ఏంటో చూడాలి. కమ్యునిస్టు పార్టీలు కనుమరుగు అవుతున్నాయి. వాటికి రేవంత్ రెడ్డి ప్రాణం పోసేలా చూస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలు ఆలోచన చేయాలి. ఏప్రిల్‌లో ఎస్ఐఆర్ రాబోతుంది. అధికారులు అప్రమత్తంగా దొంగ ఓట్లు తొలగించాలి. ఓటర్లకు తెలియకుండానే వారి ఇళ్లలో ఓట్లను చేరుస్తున్నారు. బీజేపీ నుంచి క్రాస్ ఓటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర వ్యాప్తంగా విప్ జారీ చేశాం' అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు.

## తెలంగాణలో వలంటీర్ల వ్యవస్థ

**నిజామాబాద్ :** యాసంగి పంట డిజిటల్ సర్వేను పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువును చేరుకోవడానికి, తాత్కాలికంగా వాలంటీర్లు, ప్రైవేట్ సర్వేయర్లను నియమించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా, 10,621 గ్రామాలలో 19.469 మిలియన్ల సర్వే నంబర్లు ఉన్నాయి. ఈ గ్రామాలలో 9,795 గ్రామాలకు గ్రామ మ్యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. 17.436 మిలియన్ల సర్వే నంబర్లకు అనుసంధానించిన పంట భూములను సర్వే చేసే బాధ్యత ప్రైవేట్ సర్వేయర్లు వాలంటీర్లకు అప్పగించారు. మిగిలిన 826 గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పోడు భూముల సర్వేలను నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో ఒక స్థానికుడిని వాలంటీర్‌గా ఎంపిక చేస్తారు. ప్రతిరోజూ, వారు 150 నుంచి 200 సర్వే నంబర్లకు సంబంధించిన పంటల ఫోటోలను తీసుకొని మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. అధికారులు ఫోటోకు రూ.7 చెల్లింపును నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం సర్వే కోసం రూ.30.42 కోట్లు కేటాయించింది. వీటిలో రూ.2.93 కోట్లు ఇప్పటికే వర్షాకాల సర్వేకు ఖర్చు చేశారు. మిగిలిన నిధులను ప్రస్తుత రబీ సీజన్ సర్వేను పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు. ఇటీవల, కేంద్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ చావ్లా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమై, డిజిటల్ సర్వేను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని నొక్కి చెప్పారు. బీఎస్సీ అగ్రికల్చర్ డిప్లొమా, ఇతర సైన్స్ అర్హతలు ఉన్నవారు లేదా ఇంటర్మీడియట్ లేదా 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. వారు మొబైల్ యాప్‌లను ఉపయోగించడంలో అన్నీ తెలిసి ఉండాలి. సర్వే పూర్తయ్యే వరకు వారు సెలవు లేకుండా పని చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# బెల్లంపల్లి చైర్‌పర్సన్‌గా స్వాతి,వైస్ చైర్మన్‌గా సత్యనారాయణ





**బెల్లంపల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా 7వ వార్డు కౌన్సిలర్ దావ స్వాతి రమేష్ బాబు,వైస్ చైర్మన్‌గా17వ వార్డు కౌన్సిలర్ రాగంశెట్టి సత్యనారాయణ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్,స్పెషల్ ఆఫీసర్ మనోజ్ నూతన చైర్‌పర్సన్,వైస్ చైర్మన్‌ల చేత పదవి ప్రమాణ స్వీకారం చేయించారు.అంతకుముందు మున్సిపాలిటీకి చెందిన 20మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి,అనంతరం చేతులు ఎత్తి ఓటు వేసి చైర్‌పర్సన్‌గా స్వాతి,వైస్ చైర్మన్‌గా సత్యనారాయణను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్,నూతన కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి 33వ వార్డు కౌన్సిలర్‌గా పోలు ఉమాదేవి ప్రమాణ స్వీకారం




**బెల్లంపల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో 33వ వార్డు కౌన్సిలర్‌గా పోలు ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేశారు.స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన ఆమె అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీకి బలం చేకూర్చే నాయకురాలిగా నిలిచారు.ఈ సందర్భంగా బస్తీ ప్రజలు,స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్లు పోటీ మిత్రులు ఆమెకు అభినందనలు తెలిపారు.బస్తీలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేసిన పోలు శ్రీనివాస్ సేవలను కూడా స్థానికులు ప్రశంసించారు.ప్రజల కోసం నిరంతరం కృషి చేసినందుకు ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడ్డారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రమాణ స్వీకారం అనంతరం ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతగా భావించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పోలు ఉమాదేవి తెలిపారు.

# ఘనంగా ముగిసిన న్యూజెన్ స్కూల్ క్రీడా వేడుకలు




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ తాళ్లగడ్డ ప్రాంతంలో గల రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో ఆర్.కే బ్రాండు యొక్క న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ రెండు రోజలు నిర్వహించిన క్రీడా వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు న్యూజెన్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి ఆరోహన్ ఫ్లై హై నామకరణంతో దేశభక్తి,సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలతో క్రీడా వేడుకలను ఘనంగా నిర్వహించారు.మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల విద్య ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డి,ప్రత్యేక అతిథిగా టప్పాచబుత్ర సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,గౌరవ అతిథులుగా డిప్యూటీ ఈఓ గోల్కొండ పి.పరమేశ్వరమ్మ,డిప్యూటీ ఈఓ నాంపల్లి బి.వెంకటేశ్వర్లు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (ఆసిఫ్ నగర్1)మొహమ్మద్ ముస్తఫా గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు దేవర వంశీ హాజరయ్యారు.చివరి రోజు వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మధుసూధన్,ప్రత్యేక అతిధులుగా ట్రస్మా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు




కె.ఉమామహేశ్వరరావు ట్రస్మా హైదరాబాద్ జిల్లా కార్యదర్శి షేక్ సయీద్ అహ్మద్,ట్రస్మా హైదరాబాద్ జిల్లా కోశాధికారి ఎం.రఘు ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల గౌరవ అధ్యక్షుడు బి.గాలయ్య ఆసిఫ్ నగర్ మండల కార్యదర్శి టి.జితేందర్ సింగ్ పాల్గొనగా న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల కోశాధికారి రాంకుమార్,లను న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల అద్యక్షులు రవికుమార్ కాపూరి అతిధులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తు శాలువాలతో సత్కరించి,పుష్పగుచ్చాలు అందజేసి వేదికపైకి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ప్రముఖులు జ్యోతి ప్రజ్వళన గావించి వేడుకలను ప్రారంభించారు.విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,సహస క్రీడలు చూపరులను ఆకట్టుకొన్నాయి.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు.క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతులను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు,విద్య,ఇతర రంగాల్లో విద్యార్థులు రాణిస్తేనే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవం..




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి16 (సూర్యరేఖ)** కార్వాన్,సబ్జీమండి ప్రాంతంలో గల గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ గంగా పరమేశ్వరి శ్రీపంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో అర్ధరాత్రి వరకు మహాశివరాత్రి ఉత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దేవాలయ కమిటీ చైర్మన్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు. మహాశివరాత్రి వేడుకల్లో 108 కళశాలతో భిషేకం,హోమం,అనంతరం శివపార్వతుల కళ్యాణం వీటితో పాటు స్వామివారికి విశేషమైన లింగోద్భవ అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ అధ్యక్షులు గుర్రం శివశంకర్,గంగపుత్ర సంఘం పదాధికారులు గంగపుత్ర సంఘం సర్వ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నేడు ఛలో ఐఅండ్ పిఆర్ కార్యాలయం ముట్టడి..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి16 (సూర్యరేఖ)** స్వరాష్ట్రంలో అనేక పత్రికలకు ఆర్.ఎన్.ఐ పరిగి రిజిస్ట్రేషన్ ఉన్నా ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు అద్వర్టయిజ్మెంట్లు ఇవ్వడం లేదని,అన్ని చిన్న,మధ్య తరహా పత్రికలు పీరియాడికల్స్ కు అక్రెడిటేషన్లు ఇవ్వాలని ఎంపానల్మెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ,17వ తేదీ ఉదయం 11గంటలకు హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్)వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆర్.ఎన్.ఐ పరిగి రిజిస్ట్రేషన్ తో రెగ్యులర్ గా నడుస్తున్నా ఎంపానల్మెంట్ కాని,అక్రెడిటేషన్లు రాని పత్రికల నిర్వహకులు,జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

## ఏడుపాయల వనదుర్గ ఆలయానికి పోటెత్తిన భక్తులు..



**మెదక్ /పాపన్నపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం వద్ద జాతర వైభవంగా కొనసాగుతోంది. సోమవారం ఆలయానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఏడుపాయల పరిసర ప్రాంగణం భక్త జన సంద్రంగా మారింది.భక్తులు అమ్మవారికి బోనాలు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.జాతర ప్రత్యేకాధికారి చంద్రశేఖర్,ఈవో వీరేశం ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు.పోలీసులు బందోబస్తు చేపట్టారు.సాయంత్రం 6గంటలకు ప్రధాన ఘట్టం ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉంటుంది.

## శేరీలా గ్రామంలో ఘనంగా మల్లన్న జాతర..

**బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు..**



**వెల్దుర్తి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గత మూడు రోజులుగా శేరీలా గ్రామంలోని మల్లన్న ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.చివరి రోజు సోమవారం గ్రామస్తులు డప్పు చప్పుళ్ళు పోతరాజుల విన్యాసాల నడుమ బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి మల్లన్నకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సందోహంతో నిండిపోయింది.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మల్లన్న జాతర ఘనంగా నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి మొక్కులు చెల్లించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గడ్డం వినోద్ హెచ్చరిక పనిచేయకపోతే
# కౌన్సిలర్లను ప్రజలే ప్రశ్నిస్తారు





**బెల్లంపల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో సక్రమంగా పనిచేయకపోతే ప్రజలే ప్రశ్నించే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన కౌన్సిలర్లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇరవై ఏళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి చైర్మన్ పీఠం దక్కడం ఆనందకరమని ఎమ్మెల్యే అన్నారు.పట్టణ అభివృద్ధే తమ లక్ష్యమని చెప్పారు.కౌన్సిలర్లను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి బెల్లంపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆశలు, అవసరాలకు అనుగుణంగా పని చేయడం ప్రతి కౌన్సిలర్ బాధ్యత అని పేర్కొంటూ,ఎవరికైనా నిర్లక్ష్యం ఉంటే ప్రజలే ప్రశ్నించే గొంతుకలుగా మారతారని హెచ్చరించారు.అందుకే ప్రతి కౌన్సిలర్ తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి ప్రజాసేవలో నిలవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధి పారదర్శక పాలన,ప్రజల సమస్యల పరిష్కారం దిశగా సమన్వయంతో పనిచేస్తామని ఆయన తెలిపారు.

# క్రీడలతో మానసికోల్లాసం

## షాట్ ఫోర్స్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన
## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. చిలుకానగర్ డివిజన్ ఆదర్శనగర్ లో రెబల్ యూత్ నిర్వహించిన స్టార్ ఫోర్స్ క్రికెట్ టోర్నమెంట్ ని టాస్ వేసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.చిలుకా నగర్ డివిజన్ లోని శివరాత్రి పర్వదినాన రెబల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...క్రీడల్లో యువతను ప్రోత్సహించాల్సిన అవసరం యువజన సంఘాలపై ఉందని పేర్కొన్నారు. సందర్భాన్ని బట్టి టోర్నమెంట్లు నిర్వహించే క్రీడలపై ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఉదయ భాస్కర్,కే.రఘు, చిలుకానగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగంరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్ మహేంద్ర ముదిరాజ్ మొయినుద్దీన్ మంచాల రఘు, శ్రీరాములు నవకాంత్ రెడ్డి తేజ కిరణ్ ఇతరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు
# కంది శ్రవణ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో భక్తులకు పండ్ల పంపిణీ





**ఉప్పల్,ఫిబ్రవరి16 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో వెలుగుట్ట శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో ఉపవాసం దీక్షలో ఉన్నా భక్తులకు పండ్ల(ఫ్రూట్స్) పంపిణీ చేశారు.ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని భక్తుల పండ్లు(ఫ్రూట్) పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి,గౌరిగే మల్లేష్,కృష్ణ రెడ్డి హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్-సెక్రటరీ దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా)దేవాలయం ఈఓ పెద్దిగారి శ్రీకాంత్,ఎస్టి.సెల్ నాయకులు గణేష్ నాయక్, సీనియర్ నాయకులు రాజునాయక్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,కిషన్ నాయక్,పవన్ వంజరి డివిజన్ సెక్రటరీ సుమన్ నాయక్ కళ్యాణ్ నాయక్ శివ వినోద్ సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# కూలీల హక్కులను హరిస్తున్న కేంద్రం

**బిల్లు రద్దు కై ఉద్యమిస్తూనే,చట్టాన్ని రక్షించుకోవాలి**

**డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్**



**నిజాంపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల హక్కులను హరిస్తుందని,కూలీల గొంతును నొక్కేందుకే వీబీ గ్రామ్ జీ బిల్లు 2025ను తీసుకువస్తుందని,బిల్లు రద్దుకై ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా ఉద్యమించి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలం రాంపూర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్రములో అధికారంలోకి వచ్చిన నుండి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తూ కూలీల హక్కులను పూర్తిగా తీసివేస్తూ పనికి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యదావిధంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో వామపక్షాలు సామాజిక శక్తుల తిర్రవమైన ఒత్తిడితో వచ్చిన యంజి ఎన్అర్ ఇజిఎను తీసివేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు.కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి బిల్లు 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకు రాబోతుందన్నారు.దేశంలో రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని రైతాంగం ఐక్య పోరాటం చేసి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారన్నారు. నాటి రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామీ పని హక్కులను రక్షించుకొవాలన్నారు. దేశ వ్యాప్తంగా 33కోట్ల కూలీల హక్కులను కాల రాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమించి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ...



**నిజాంపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పూసల చంద్రకళ,కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో సోమవారం గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వారు ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు నిర్మించాలనే కృచనిత్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం శు భసూచకమన్నారు.ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణానికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు నిజాంపేట మండల గ్రామ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి,ఉప సర్పంచ్ ఆకుల మహేందర్,ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి,డైరెక్టర్ బజార్ రమేష్,కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి,గ్రామస్తులు తిరుపతి భూపాల్, మైపాల్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం..
## అభివృద్ధికి పార్టీలతీతంగా కలిసిరండి.!

**ఎమ్మెల్యే కేవీఆర్ అవినీతి కింగ్**

**నాపై ఒక్క మరక లేదు..**

**పట్టణ అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రత్యేక నిధులు..**

**మార్చి నాటికి తీరనున్న తాగునీటి కష్టాలు**

**షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నూతన మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, కౌన్సిలర్లతో కలిసి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రాజకీయాలు,పట్టణ అభివృద్ధి ప్రణాళికలు మరియు స్థానిక ఎమ్మెల్యే తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**సమిష్టి కృషితోనే అభివృద్ధి..**

“ఎన్నికల వరకే పార్టీలు..ఆ తర్వాత అందరి సహకారంతో కామారెడ్డిని అభివృద్ధి చేసుకుందాం“ అని షబ్బీర్ అలీ ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మద్దతుతో కలిసి 22మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు,11మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల అండతో ఉమారాణి చైర్మన్ గా ఎన్నికయ్యారని,వైస్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కు దక్కిందని ఆయన వివరించారు.అందరం కలిసికట్టుగా పట్టణాన్ని అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.రూ.500 కోట్ల నిధుల లక్ష్యం – రూ.300 కోట్లు ఖరారు. కామారెడ్డి అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.నిజామాబాద్ స్మార్ట్ సిటీకి రూ.వెయ్యి కోట్లు ఇస్తున్న నేపథ్యంలో కామారెడ్డికి కూడా రూ.500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరానని తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం, ప్రత్యేక నిధుల కింద రూ.300 కోట్లు ఇచ్చేందుకు హామీ ఇచ్చారని వెల్లడించారు. ఇప్పటికే పట్టణంలో రూ.200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## చింతల వసంత విజయోత్సవ ర్యాలీతో
## మార్మోగిన వార్డు..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతల వసంత ఘన విజయం సాధించడంతో ఆవార్డు విజయోత్సాహంతో కదిలింది.ఆమె విజయాన్ని పురస్కరించుకుని భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.డప్పుల మోతలు,బాణాసంచా పేలుళ్ల,కాంగ్రెస్ జెండాల రెపరెపల మధ్య ర్యాలీ అట్టహాసంగా సాగింది.పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నినాదాలతో వార్డు అంతా మార్మోగించారు.చింతల వసంతను పూలమాలలతో ముంచెత్తి ఘనంగా సత్కరించగా,కార్యకర్తలు భుజాలపై ఎత్తుకుని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చింతల వసంత మాట్లాడుతూ...“ప్రజలు నాపై ఉంచిన విశ్వాసం జీవితాంతం మర్చిపోలేను.15వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను.ప్రతి ఇంటి సమస్య పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తాను”అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఈ విజయం ప్రజల ఆశయాల విజయమని, రాబోయే రోజుల్లో వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. విజయోత్సవ ర్యాలీతో 15వ వార్డు పండుగ వాతావరణాన్ని తలపించగా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.

# క్రీడలతో నూతన ఉత్తేజం

**పరమేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** క్రీడల్లో గెలుపోటములు సహజమని,గెలుపు కోసం నిరంతర శ్రమించాలని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ లోని బండబావి కమ్యూనిటీ హాల్ లో పరమేశ్వర యూత్ అధ్యక్షులు నాగిముదిరాజ్ శివముదిరాజ్ ల ఆధ్వర్యంలో పరమేశ్వర యూత్ అసోసియేషన్ నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.యువత క్రీడల్లో ముందుండి,ఆరోగ్యంగా,క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నదే మా లక్ష్యం,ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మల్లాపూర్ డివిజన్ లో మరిన్ని జరగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను"అని అన్నారు.అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులునెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... "పరమేశ్వర్ అన్న రావడం వల్ల యువతలో మరింత ఉత్సాహం పెరిగింది,ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించిన పరమేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలాడి గెలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మక్తాల బాలరాజ్ గౌడ్ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,జానీ వేణు నిక్కీగౌడ్ టిల్లు కప్పర సాయి ఎస్ వి.కిట్టు సురేష్ గౌడ్ పర్వతాలు వెంకన్న జయంత్ వినేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ శంకర్ నగర్ శివాలయంలో కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణోత్సవం

**ఉత్సవానికిపెద్ద ఎత్తున హాజరైన భక్తులు..**





**ఉప్పల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినంలో రామంతపూర్ రామ్ శంకర్ నగర్ శివాలయంలో భాగంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగాయి.మహా శివరాత్రి సందర్భంగా అర్ధరాత్రి 12:00 లింగోద్భవ పూజలు ఘనంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు అర్ధరాత్రి12 గంటలకు లింగోద్భవ సమయంలో పాల్గొని మహాశివుడికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కళ్యాణ వేడుకలు కన్నులపండువగా జరిగాయి.బిజెపి సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్ దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాగరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు సకల ఏర్పాటు చేశారు.ఈ కళ్యాణ మహోత్సవంలో రామ్ శంకర్ నగర్ పరిసర ప్రాంతాల్లోని కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

# శ్రీచిత్రపతి శివాజీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు16న ఎంపిక ప్రారంభం

**17,18తేదీల్లోపోటీలు19న ఫైనల్ పోటీలు..**



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో 17,18తేదీల్లో 13వ చిత్రపతి శివాజీ కేసరి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు19న ఫైనల్ పోటీలు హిందూ వాహిని భాగ్యనగర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు కే.గోవర్ధన్ పహిల్వాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్బంగా పోటీ అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..జూనియర్లు కేజీల28,32,38,42,46 క్యాటగిరిలు,సీనియర్లు 50,57,65,70,74,79 కేజీలు,86 ఆపై సూపర్ విభాగాలలో పాల్గొనే అభ్యర్థుల నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. శ్రీచిత్రపతి శివాజీ కేసరి టైటిల్ 75నుండి100 కేజీల వరకు,వీర్ శంభాజీ బాల్ కేసరి టైటిల్ 50 నుండి 60 కేజీల వరకు,వీర్ నారి తారా బాయి మహిళా టైటిల్ 50నుండి60కేజీల మహిళా విజేతలకు టైటిల్ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు.ఈ సందర్బంగా దేవర వంశీ మాట్లాడుతూ...నేటి యువతను కుస్తీ పోటీలకు ప్రోత్సహించేందుకు భావితరాలకు యువ మల్లయోధులను తయ్యారు చేసి సమాజానికి ఉపయోగపడేలా నగర,రాష్ట్ర,దేశ స్థాయిల్లో వారి ప్రతిభను ప్రపంచానికి చాటాలనే ఉద్దేశ్యంతో కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఘనంగా వెంకట్ రెడ్డినగర్ లో మహాశివరాత్రి జాగరణ మహోత్సవం





**ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకట్ రెడ్డినగర్ బస్ స్టాండ్ ప్రాంగణంలో ఈశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి నిర్వహించిన మహాశివరాత్రి జాగరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు పచ్చిమట్ల అనిల్ గౌడ్,సుదగాని మల్లేష్ గౌడ్,పీసరి శంకర్ సుదగాని శ్రీశైలంగౌడ్,ల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి అరుణ్ పటేల్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. లయకారుడైన ఆ పరమశివుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని,శివనామ స్మరణతో ఈ రాత్రంతా భక్తిశ్రద్ధలతో గడపడం ఎంతో పుణ్యఫలమని నిర్వాహకులతో పంచుకున్నారు.

## రైతుల ఖాతాల్లో నేరుగా రూ.514 కోట్ల సన్న వడ్ల బోనస్..



గజ్జే కిషన్

**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి16(సూర్యరేఖ)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జియాగూడ డివిజన్ అధ్యక్షులు గజ్జే కిషన్ తెలిపారు.ఈ సందర్బంగా డివిజన్ ఇమాంపురా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గజ్జే కిషన్ మాట్లాడుతూ.. ఖరీఫ్ లో రైతుల వద్ద ప్రభుత్వం కొనుగోలు చేసిన సన్నవడ్లకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ. 514 కోట్ల36 లక్షల నిధులను విడుదల చేసిందన్నారు.క్వింటాల్ కు రూ.500 చొప్పున బనస్ రూపంలో రైతుల ఖాతాలో నేరుగా జమకానున్నాయని,దీని ద్వారా సుమారు 2.17లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారని తెలిపారు.ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం రూ.1939 కోట బోనస్ ను చెలించిందని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు రైతులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అదనంగా ఇస్తోందని,దీనివల్ల రైతులకు ఆర్థికంగా మరింత చేయూత అందించినట్లు అవుతోందని గజ్జే కిషన్ పేర్కొన్నారు.

## కుటుంబ విలువలను కాపాడుకోవాలి..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస రావు కెజి సిరిపురం గ్రామంలో నిర్వహించిన ఐనాలవారి విజయోత్సవ సభలో శెట్టిపల్లి శ్రీనివాసరావు కుటుంబ విలువలను కాపాడుకోవడం ఉత్తమ సమాజ నిర్మాణానికి అత్యంత అవసరమని అన్నారు.కుటుంబం అనేది సమాజానికి పునాది అని పేర్కొంటూ,పెద్దల పట్ల గౌరవం,పరస్పర సహకారం, ఐక్యత వంటి విలువలను తరువాత తరాలకు వారసత్వంగా అందించాలని సూచించారు.నేటి కాలంలో కుటుంబ వ్యవస్థ బలపడితేనే సమాజంలో శాంతి,అభివృద్ధి సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామంలో ప్రతి కుటుంబం ఒకరి ఎదుగుదలకు మరొకరు తోడ్పడుతూ సోదరభావం తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐనాల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీళ్లు..



**మేడ్చల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్-కిష్టాపూర్ డివిజన్ లో రోడ్డుపై డ్రైనేజీ నీళ్లు పారుతున్నాయి. దీనితో వాహనదారులు పాదాచార్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెండు మూడు రోజులకు ఒకసారి రోడ్డుపై ఉన్న డ్రైనేజీ పొంగి రోడ్డు అంతా గుంతలుగా మారడంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సి వస్తుందని,ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.నిత్యం ఎంతోమంది ప్రయాణించే ఈ రోడ్డుపై డ్రైనేజీ నీళ్లు పొంగి పొరడం ద్వారా ఇబ్బందులు పడడమే కాకుండా,దుర్వాసన వెదజల్లుతుందని,రాత్రి సమయాలలో దోమల బెడద కూడా ఎక్కువైందని స్థానికలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పక్కనే ఉన్న కొన్ని హోటల్ల నుండి వచ్చే డ్రైనేజీ నీళ్లతోనే నిత్యం డ్రైనేజ్ పొంగి రోడ్డుపై ప్రవహిస్తుందని స్థానికులు అంటున్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# 33వ వార్డు కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పోలు ఉమాదేవి





## ప్రజలకు అభివాదం తెలిపిన పోలు ఉమాదేవి శ్రీనివాస్

**బెల్లంపల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ(** బెల్లంపల్లి మున్సిపాలిటీలో 33వ వార్డు కౌన్సిలర్‌గా పోలు ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు.మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారుల సమక్షంలో ఆమె శపథం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం వార్డు ప్రజలకు అభివాదం తెలుపుతూ ఉమాదేవి మాట్లాడుతూ... “నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.33వ వార్డు అభివృద్ధే నా ప్రధాన ధ్యేయం,ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పని చేస్తానని తెలిపారు.ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి నామినీని కూడా గౌరవంగా గుర్తుంచుకుంటానని ప్రజల కోసం కలిసి పనిచేసే వాతావరణం ఏర్పడాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. వార్డులో తాగునీరు, రహదారులు,డ్రైనేజ్,వీధి దీపాలు వంటి సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలు అందిస్తూ,33వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

**ఐదు ప్రాంతాల్లో మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన...**
**సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి.**




**రామాయంపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**ంరామాయంపేట మండలంలోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచ్ వెంకుగారి ఉమాసంజీవరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.గ్రామంలోని రామాలయం ముందు,ఎస్సీకాలనీ,ఎస్సీ స్మశాన వాటిక ముందు,మాల వాడకు,హిందూ స్మశానవాటిక,పిట్టల వాడలో మీని వాటర్ ట్యాంక్ లను నిర్మిస్తున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆగ్రామ సర్పంచ్ ఉమాసంజీవరెడ్డి మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని తెలిపారు.రాజకీయాలకు తాను కొత్తగా వచ్చినా, అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు.ఎన్నికలకు ముందు తాను గ్రామ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటివి దశల వారిగా పూర్తి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.అందరూ బాగుండాలి,గ్రామ సంక్షేమానికి అందరూ సూచనలు ఇవ్వాలని తెలిపారు.గ్రామంలో ఐదు ప్రాంతాల్లో మినీ వాటర్ ట్యాంకులను కట్టిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిని,కొంతమంది కావాలని అడ్డుకుంటే వారిని గ్రామ ప్రజలు చూసుకుంటారని తెలిపారు.జిల్లాలోనే ఆర్ వెంకటాపూర్ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చి దిద్దడానికి తాను శాశ్వత కృషి చేస్తున్నట్లు తెలిపారు.మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని వెంకు ఉమాసంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనురాధ నరేష్,వార్డ్ సభ్యులు గట్టయ్య,స్వామి, ఎల్లం నాగరాణి గ్రామస్తులు సంజీవరెడ్డి సీద్దరాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మేయర్,చైర్మన్ల ఎంపిక ప్రక్రియ






**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 1నగరపాలక సంస్థ,4 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలలో భాగంగా మేయర్, డిప్యూటీ మేయర్ చైర్మన్,వైస్ చైర్మన్,ల ఎంపిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఎంపిక ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60డివిజన్లకు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన కార్పొరేటర్లతో మంచిర్యాల పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయ హాల్ లో ఎన్నికల పరిశీలకులు కె.గంగాధర్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్,ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మేయర్ గా ధరణి మధుకర్,డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్యలను ఎన్నుకున్నారని తెలిపారు.బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,కమిషనర్ సంపత్,ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి చైర్ పర్సన్ గా దావ స్వాతి,వైస్ చైర్ పర్సన్ గా రాగంశెట్టి సత్యనారాయణలను ఎన్నుకున్నారని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్ గా పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ గా నాయకపు వినయ్ లను ఎన్నుకున్నారని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్ గా దొంత అంజలి,వైస్ చైర్ పర్సన్ గా మోతుకూరి రాజేశ్వరిలను ఎన్నుకున్నారని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు ఎన్నికలు జరగగా సోమవారం రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక ప్రమాణ స్వీకారం,చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఈనెల



17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నారం పాఠశాల అధ్యాపకుడిపై చర్యలు తీసుకోండి..

**జిల్లా విద్యాధికారికి విద్యార్థి సంఘాల వినతి**



**మందమర్రి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ప్రవర్తనపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్,ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జుమ్మిడి గోపాల్,లు డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాబోధనలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాడని, విద్యార్థుల భవిష్యత్తును,పాఠశాల విద్యా ప్రమాణాలను రక్షించడానికి అతనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పొన్నారంలోని ఉన్నత పాఠశాలలోని సదరు ఉపాధ్యాయుడు తరగతి గదిలో చెప్పే పాఠాలు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చెప్పడం లేదని,పాఠ్యాంశాలు స్పష్టంగా వివరించక పోవడం వల్ల విద్యార్థుల చదువు పూర్తిగా దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల చిన్న తప్పిదాలను పెద్దగా చేసి ప్రతి రోజూ విద్యార్థులను ఇష్టం వచ్చినట్లుగా చితకబాదుతున్నాడని,దీంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సదరు ఉపాధ్యాయుని నిర్వాకం మూలంగా పాఠశాలకు రావడానికి కొంతమంది విద్యార్థులు భయపడే దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భద్రత, ఆత్మవిశ్వాసం,సానుకూల విద్యా వాతావరణం ఉండాల్సి ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుడి ప్రవర్తన మూలంగా పాఠశాలలో పూర్తి విరుద్ధమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు.దీంతో విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి,భవిష్యత్తుకు తీవ్ర నష్టం కలుగుతుందని,పాఠశాలలో శారీరక శిక్షలు చట్టపరంగా నిషేధించిన ప్పటికీ ఇక్కడి పాఠశాలలో కొనసాగడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయుని నిర్వాకంను సీరియస్ గా పరిగణించి,తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలలో విద్యార్థులకు సురక్షితమైన, విద్యా వాతావరణం కల్పించాలని కోరారు.

## షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా అగ్గనూరు బస్వం..




**షాద్ నగర్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా అగ్గనూరు బసవేశ్వర్ ను కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. సోమవారం అగ్గనూరు బసవేశ్వర్ ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకార అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అగ్గనూరు బస్వంను సన్మానించి శుభాకాంక్షలు తెలియ చేశారు.ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు పోటీ నెలకొనడం,రాజకీయ క్యాంపు నిర్వహించడం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,పార్టీ అధిష్టానం కలుగజేసుకొని సర్ది చెప్పడంతో అగ్గనూరు బస్వం చైర్మన్ ఎంపిక ఖరారయ్యింది. చైర్మన్ అగ్గనూరు బస్వంతో పాటు వైస్ చైర్మన్,మరియు గెలుపొందిన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

## ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించిన సర్పంచ్ శైలజ శ్రీనివాస్..



**నిజాంపేట,ఫిబ్రవరి16 (సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్,గ్రామ పరిశుద్ధ కార్మికుల కష్టాల్లో పాల్గొని సోమవారం ఇంటింటికి తిరుగుతూ చెత్త బండి ట్రాక్టర్ నడిపిస్తూ గ్రామంలోని వీధులో తడి చెత్త పొడి చెత్త సేకరించారు.అలాగే గ్రామస్తులు తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి పరిశుద్ధ కార్మికులకు అందజేయాలని గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది.గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు పాటించినట్లయితే ఎలాంటి రోగాలు దరిచేరవని గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ప్రజా పాలనలో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట..!





**పరమేశ్వర్ రెడ్డి చొరవతో చిలుకనగర్ డివిజన్ లో మైనార్టీ మహిళలకు కుట్టి మెషిన్లు అందజేత..**

**ఉప్పల్,ఫిబ్రవరి16 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,చిలుకానగర్ డివిజన్ ఇంచార్జి అకిటి ఆగంరెడ్డిల కృషితో చిలుకానగర్ డివిజన్ ప్రెసిడెంట్ ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్ ప్రత్యేక చొరవతో డివిషన్లో మైనారిటీ మహిళలకు కుట్టు మెషిన్ లు అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద చిలుకనగర్ లో మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేయించుటకు ప్రత్యేక చొరవ తీసుకున్న డివిజన్ ప్రెసిడెంట్ ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్,కి మైనారిటీ మహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిలుకనగర్ డివిజన్ ప్రెసిడెంట్ ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్,డివిజన్ ఇంచార్జి అకిటి ఆగంరెడ్డి సీనియర్ నాయకులు నల్లవెల్లి మహేందర్ మండల అమర్ శంకర్ మాము ఫహీమ్ కాసిం పాషా నాగుల శ్రీనివాస్ కిరణ్ డేవిడ్ సత్యం మరియు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీల కోసం చేస్తున్న సంక్షేమ పథకల గురుంచి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ ప్రాంత అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని వివరించారు.ఈ సందర్భంగా ముల్కపల్లి రాజేష్ మాట్లాడుతూ... మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో చిలుకనగర్ డివిషన్లో మైనార్టీ వర్గాల మహిళలకు ఈ కుట్టుమిషన్లు అందజేస్తున్నామని తెలిపారు.ఈ పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందడంతో పాటు స్వయం ఉపాధికి అవకాశాలు ఏర్పడతాయని,ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా ఎక్కువగా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు.ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు.

# ఎల్లంపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవి కైవసం చేసుకున్న బీఆర్ఎస్





**మున్సిపల్ చైర్ పర్సన్ గా లావుడ్య శ్రీదేవి**
**వైస్ చైర్ పర్సన్ గా మేకల రజిత దేవేందర్ రెడ్డి ఎన్నిక..**

**మేడ్చల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా 8వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ లావుడ్య శ్రీదేవినాయక్ ఎంపికయ్యారు. వైస్ చైర్ పర్సన్ గా 19వ వార్డుకు చెందిన బీజేపీ అభ్యర్థిని మేకల రజిత దేవేందర్ రెడ్డి ఎంపిక ఎంపికయ్యారు.ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని బైబిల్ కళాశాల ఆవరణలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ల ఎంపికను నిర్వహించారు.చైర్పర్సన్ గా ఎంపికైన శ్రీదేవి నాయక్ ను 22వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ సద్ది నిఖిత రెడ్డి,శ్రీదేవి పేరును ప్రతిపాదించారు. అయితే శ్రీదేవికి పోటీ ఎవరు రాకపోవడంతో మున్సిపల్ చైర్ పర్సన్ గా శ్రీదేవిని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికను చేతులెత్తే పద్ధతిలో నిర్వహించారు.బిఆర్ఎస్ కు మద్దతు ఇచ్చిన బిజెపికి వైస్ చైర్మన్ పదవిని అప్పగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల చేత ఎన్నికల అధికారి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్ పర్సన్,వైస్ చైర్పర్సన్ ఎన్నిక తర్వాత ప్రమాణ స్వీకారం చేశారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం పెద్ద ఎత్తున చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాసంచ కాల్చుతూ సంబరాలు నిర్వహించుకున్నారు.ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు ప్రజా సేవలో కొనసాగుతామని వెల్లడించారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్దే ప్రధాన ఎజెండా

**దశలవారిగా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నా..**
**నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయల అభివృద్ధి**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తన ప్రధాన ఎజెండా అని నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. నిరంతరం ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు చొరవతో పని చేస్తున్నామని వివరించారు.ఇప్పటికే కోట్ల రూపాయలను వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సోమవారం కాటేదాన్ టీఎన్జీవోఎస్ సాయి కాలనీలో రూ.15.34 లక్షల అంచనా వ్యయంతో నూతన డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో వెనక్కు తగ్గకుండా పని చేయడం జరుగుతుందన్నారు. మంచినీరు రోడ్లు, వీధిదీపాలు,డ్రైనేజీ,పారిశుద్ధ్యం వంటి అనేక సమస్యలకు పరిష్కారం చూపడమే తన ప్రధాన ధ్యేయమన్నారు.ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలతో చర్చించడం ఉన్నతాధికారులకు నివేదించడం వంటి చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. పనుల్లో అధికారులు కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సాయికాలనీలోని బాప్టిస్ట్ చర్చి సమీపంలో 250 ఎంఎం దయా సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణం,జాయింటింగ్ పనులను ఈ నిధులతో పూర్తి చేయనున్నారని వివరించారు. నియోజకవర్గాన్ని సమస్యలు లేకుండా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,జలమండలి అధికారులు జీఎం లక్ష్మి,డీజీఎం రేణుక,కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులచే మహాశివరాత్రి సందర్భంగా సాంస్కృతికా కార్యక్రమాలు

**రాయికల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం త్రుకుటాలయంలో సాంస్కృతి కార్యక్రమాలు భాగంగా మహాశివరాత్రి సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పురాప్రముఖులు భక్తులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం కేశవనాథ ఆలయములో సాంస్కృతికా కార్యక్రమలు నిర్వహిస్తామని మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 9 గంటల నుండి 12గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఆనందంగా ముస్తాబై ప్రదర్శినిస్తుంటారని ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్ అన్నారు.అలాగే వివిధ పాఠశాల విద్యార్థులు కూడా ఈనృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు.



## ఉప్పల్ వెలుగు గుట్టలో ఘనంగా గిరిప్రదక్షిణ పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

**గిరి ప్రదక్షణకు ఏర్పాటు చేసిన ఈవో పెద్దిగారి శ్రీకాంత్**



**ఉప్పల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మహాశివరాత్రి పురస్కరించుకొని ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీమల్లికార్జునస్వామి ఆలయం చుట్టూ భక్తులు భారీగా గిరి ప్రదక్షిణలు సోమవారం రాత్రి పెద్ద ఎత్తున చేశారు.ఆలయ ఈవో పెద్దిగారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన గిరి ప్రదక్షణలో పెద్ద ఎత్తున భక్తులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు.ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గిరి ప్రదక్షణలో పాల్గొని భక్తిని చాటారు.'ఓం నమఃశివాయ' స్మరణతో వెలుగు గుట్ట చుట్టూ కాలినడకన ప్రదక్షిణ చేస్తూ,శివయ్యను దర్శించుకుంటూ ప్రత్యేక ఉపవాసాలు పాటిస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేక సదుపాయాలు కల్పించినట్లు ఆలయ ఈవో పెద్దిగారు శ్రీకాంత్ తెలిపారు.గిరి ప్రదక్షణలో భక్తి భావంతో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని భక్తిని చాటుకున్నారు.

## సొంత నిధుల నుండి బోరు బావి తవ్వించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త



**శివంపేట,ఫిబ్రవరి16 (సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని డిసెంబర్ నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హామీ మేరకు మొదటి వార్డులో ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పప్ప మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి బోరుబావి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ, నరసయ్య,వార్డు సభ్యులు ముయ్యడ్డి,ముత్యాలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, షేర్పల్లి నరేష్,కొవ్వూరి యాదగిరి కమలయ్యగారి మల్లేశ్వరి,నరసింహులు పెద్దకోళ్ల విక్రం,రెడ్డిపల్లి అశోక్,మాజీ వార్డు సభ్యులు, వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్,బాసంపల్లి పోచ గౌడ్,ముయ్యడ్డి సింహం సీనియర్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్,దొడ్ల శంకర్,దడువై అశోక్, దొడ్ల అశోక్ వరగంటి రమేష్ గుప్త,పైనం యాదగిరి పెద్ద ఎత్తున పిఎంజి యువసేన సభ్యులు కాలనీ వాసులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కార్యాలయంలో శాలువలతో సత్కారం..




**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి 16 (సూర్యరేఖ)** జగిత్యాల మునిసిపల్ ఎన్నికలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల ఓటర్లు తీర్పు ఇచ్చిన తీరును నాయకులు ఆనందోత్సవాల మధ్య సోమవారం చైర్మన్ వాణి శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ అధిష్టాన వర్గం షీల్డ్ కావరును జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్యతో పంపించి మున్సిపల్ అధికారులకు అట్టి బీఫామ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్నికలు ముగిసిన తర్వాత ఆనందాన్ని కార్యకర్తలతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంచుకోవడం జరిగింది.ఆకాశానికి హద్దులు లేవని,నాయకుడు తలుచుకుంటే ఏదైనా చేయవచ్చునని సంజయ్ అని కార్యకర్తలు అనుకుంటూ మరియు ఉత్సాహంగా కాంగ్రెస్ అనేది బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని జగిత్యాలలో నిరూపితమైంది.ఈ సందర్భంగా నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు రోధిస్తూ ఉంటే సంజయ్ కార్యకర్తలు డాన్సులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఎత్తుకొని పూల హారాలు వేసి శాలువాలతో సత్కరించారు జగిత్యాల సింహంలా మా సంజయ్ అన్నని అనడంతో మోతే రోడ్లో ఉన్న బిఆర్ఎస్ కార్యాలయంలో పటాకులు కాల్చి పూలు చల్లుకున్నారు.

# మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం






పాల్గొన్న బీజేపీ నాయకులు వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** ఆ పరమేశ్వరుని కరుణ,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు గోషామహాల్ ప్రబరి వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 800వందల మందికి పైగా స్వామి వారిని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...ఆ పరమేశ్వరుని చల్లని చూపుతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని వేడుకలను నిర్వహించుకోవడం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వై.గోపాల్,గుంజ బాబురావు యాదగిరి రాము ముదిరాజ్ స్వామి సతీష్ జ్ఞానేశ్వర్ ఇద్దప్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విన్నవించిన సోమ శ్రీనివాస్ గుప్త



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త వివరించారు.ఈ మేరకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను నిరంతరం సహకారం కోరుతున్నామని వివరించారు.ఎమ్మెల్యే సైతం అభివృద్ధి పట్ల, సమస్యల పరిష్కారం పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు.ఎలాంటి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి సావధానంగా విని పరిష్కారంపై దృష్టి పెడుతున్నారని ఆయన వివరించారు.బాబుల్ రెడ్డి నగర్ నుంచి మార్కండేయనగర్ హనుమాన్ దేవాలయం వరకు ప్రజలు డ్రైనేజీ సమస్యను ఎదుర్కొంటుండటంతో సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో కాలనీవాసులు స్థానికులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి జలమండలి అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.సమస్యను త్వరితగతిన పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని,డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు ప్రజలు కలిసి అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయ మన్నారు. అనంతరం మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.పనులు వేగంగా పూర్తి అయ్యేలా స్థాని కులంతా సహకరిస్తారని చెప్పారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షులు ధనంజయ కాళీదాస్ కిషోర్ సోమ సందీప్,రాములు నాయక్ జంగీర్ శికేందర్,బక్కరెడ్డి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గజవాడ లావణ్య,వైస్ చైర్‌పర్సన్‌గా పోచమ్మల నవనీత ఏకగ్రీవ ఎన్నిక







ప్రశాంత వాతావరణంలో ముగిసిన ఎన్నికలు..
పట్టణంలో ఘనంగా విజయోత్సవ ఊరేగింపు..

మహిళ నాయకత్వానికి మద్దతుగా ఏకగ్రీవ సర్వం వినిపించిన రామాయంపేట మున్సిపాలిటీ రాజకీయ ఉత్కంఠకు తరలించుతూ చైర్పర్సన్ గా గజవాడ లావణ్య,వైస్ చైర్ పర్సన్ గా పోచమ్మల నవనీతల,ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ప్రశాంతంగా ముగిసిన ఈ ఎన్నికలు పట్టణ రాజకీయాల్లో కొత్త దిశకు నాంది పలికాయి. సంబరాల నడుమ అధికార పగ్గాలు చేపట్టిన మహిళా జంట అభివృద్ధి అజెండాతో ముందుకు సాగనున్నట్లు ప్రకటించడంతో పట్టణ ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.




**రామాయంపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీలో అధికార పగ్గాలు మహిళల చేతుల్లోకి చేరాయి.మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గజవాడ లావణ్య నాగరాజు,వైస్ చైర్‌పర్సన్‌గా పోచమ్మల నవనీత గణేష్, ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ఆరంభమైంది. ఉత్కంఠ నడుమ జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడం విశేషం.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చైర్‌పర్సన్ పదవికి గజవాడ లావణ్య పేరును నాలుగో వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న ప్రతిపాదించగా,9వ వార్డు కౌన్సిలర్ దేవుని రంజిత్ బలపరిచారు.ఇతర నామినేషన్లు లేకపోవడంతో లావణ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సభాగృహం చప్పట్లతో మార్మోగింది.అదేవిధంగా వైస్ చైర్‌పర్సన్ పదవికి పోచమ్మల నవనీత పేరును 11వ వార్డు కౌన్సిలర్ దాకి శ్యామల స్వామి ప్రతిపాదించగా ఏడవ వార్డు కౌన్సిలర్ నాగరాజు మద్దతు తెలిపారు.ఈ పదవికీ ప్రత్యర్థులు లేకపోవడంతో నవనీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రకటన అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. పూలమాలలు శుభాకాంక్షల వెల్లువల మధ్య కొత్త చైర్‌పర్సన్ వైస్ చైర్‌పర్సన్‌లను అభినందించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున విజయోత్సవ ఊరే గింపు నిర్వహించారు. డప్పులు బాణాసంచాల మధ్య కార్యకర్తలు నినాదాలతో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గజవాడ లావణ్య మాట్లాడుతూ, "ప్రజలు ఇచ్చిన బాధ్యతను అభివృద్ధి రూపంలో తిరిగి చెల్లిస్తాను.పారదర్శక పాలనతో ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యం ఇస్తాం,"అని హామీ ఇచ్చారు. పోచమ్మల నవనీత కూడా పట్టణ అభివృద్ధే తమ లక్ష్యమని, కౌన్సిలర్లందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. మహిళా నాయకత్వం ముందుకు రావడం, ఏకగ్రీవ ఎన్నిక జరగడం రామాయంపేట రాజకీయాల్లో విశేషంగా నిలిచింది.ఇకపై పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల ప్రజా సమస్యల పరిష్కారంపై కొత్త బృందం దృష్టిసారించనుంది.

## ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం...

ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరు.!
అన్నదానం నిర్వహించిన పబ్బ స్వరూపరాణి-రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు..



**శివంపేట,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా గత రెండు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా శ్రీఉమామహేశ్వరుల కళ్యాణం ఆలయ ధర్మకర్తలు పబ్బ రమేష్ గుప్త, స్వరూప దంపతులు,పబ్బ మహేష్ గుప్త,స్వాతి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం కమనీయంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.అంతకు ముందు మృత్యుంజయ హోమం రుద్రాభిషేకం క్రతువులను వేదపండితులు శాస్త్రుల వామన శర్మ నెత్రుత్వంలో అర్చకులు జరిపించారు.ఉమామహేశ్వరుల కళ్యాణ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులు మండల ప్రజలపై ఎల్లపుడు ఉండాలని,ఇంతటి ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్న పబ్బ రమేష్ రమేష్ కుటుంబ సభ్యులకు మరింత సేవ చేసుకునే భాగ్యం నిండుగా కలిగించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు ఆమె అన్నారు.అనంతరం పబ్బ మహేష్ గుప్త కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో భక్తులందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వామివారీ కళ్యాణవేడుకలలో గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ మాజీ జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, సర్పంచులు వెంకటేశ్వర్,బ్యాగరి నర్సయ్య,విజయ్ నాయక్ మోకాళ్ల నవీన్, చింతకాయల కుమార్,సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,బాసంపల్లి రామగౌడ్ జంగం విజయ వెంకటేష్,వంజరి గౌరీశంకర్,కొండల్ బాసంపల్లి పోచగౌడ్,పైనం యాదగిరి,పవన్ గుప్త,చంద్రకళ శ్రీశైలం యాదవ్,మర్రి మహేందర్ రెడ్డి,అధిక సంఖ్యలో నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ పీఠాన్ని సమిశీడ్ల వాణి సంజయ్ వర్గం కైవసం..




**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా కేంద్రమైన జగిత్యాల మున్సిపల్ చైర్మన్గా కాంగ్రెస్ అభ్యర్థి సమిండ్ల వాణిని చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు.అలాగే వైస్ చైర్మన్గా జీనత్ పార్వీన్లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజేంగి నందయ్య కాంగ్రెస్ పార్టీ సీల్డ్ కవర్ను ఎన్నికల అధికారికి అందజేశారు. చైర్పర్సన్ గా 18వ వార్డు కౌన్సిలర్ కూతురు శేఖర్ ప్రపోజ్ చేయగా జంబర్తి గంగ లక్ష్మి బలపరిచారు. దీంతో 39మంది సభ్యులు ఓట్లు వేసి సమిండ్ల వాణి శ్రీనివాస్ ని చైర్పర్సన్ ఎన్నుకున్నారు.జగిత్యాల మున్సిపల్ ఎన్నికతో జీవన్ రెడ్డి,సంజయ్ కుమార్ వర్గాల మధ్య ఉన్న సమస్యను కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఒక కొలిక్కి తెచ్చి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గాన్ని నిజమైన కాంగ్రెస్గా గుర్తించింది అయితే జీవన్ రెడ్డిని మాత్రం పట్టించుకోలేదు.ఏ విధంగా చూసినా నిజమైన కాంగ్రెస్ కార్యకర్తగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గాన్ని కాంగ్రెస్ అధిష్టాన వర్గము గుర్తించింది.

## కొత్తపేట నాగాలయములో జాతర ఉత్సవాలు..



**రాయికల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో గల రాజరాజేశ్వర నాగాలయంలో జరుగుచున్న జాతర ఉత్సవాల్లో భాగంగా నేడు హోమం ఆలయ అర్చకులు చెలుకు రాజేశ్వర శర్మ వైదిక నిర్వహణలో నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో కార్యనిర్వహనాధికారి ఎం.విక్రమ్, ఆలయ చైర్మన్ దానవేని రాము ధర్మకర్తలు ముక్కెర లక్ష్మీ-ముత్యం,పల్లపు వెంకట్, ఎన్నమనేని సతన్న, దశమందం లచ్చన్న,పోతవేని సత్తన్న మరియు గిరిదావారు దాసరి పద్మయ్య,దేవాదాయశాఖ సిబ్బంది పెడివెల్లి నర్సయ్య కె.రవీందర్ జి.శివకేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవనాథ ఆలయంలో రథోత్సవం..
# రాయికల్ గుడికోటలో భక్తజన సందోహం







**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో కొలువై ఉన్న అతి ప్రాచీన చెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర సూర్యనారాయణ స్వామి ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల హర్షాతిరేకాల నడుమ ఘనంగా రథోత్సవం నిర్వహించారు.నాటి రావికంటిగా ప్రసిద్ధి చెందిన నేటి రాయికల్ గ్రామంలో 13వ శతాబ్దంలో నిర్మితమైన ఈ గుడికోట ఆలయం చారిత్రక,శిల్పకళా వైభవానికి నిలువెత్తు నిదర్శనం.శైవ,వైష్ణవ సంప్రదాయాల సమన్వయంగా శ్రీచెన్నకేశవనాథుడు,పంచముఖ లింగేశ్వరుడు సూర్యనారాయణ స్వాములు ఒకే ఆలయ సముదాయంలో పూజలు అందుకోవడం ఈ దేవాలయ ప్రత్యేకత..మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీపంచముఖ లింగేశ్వర స్వామివారికి రథోత్సవ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.వేలాది మంది భక్తులు"హరహర మహాదేవ","శంభో శంకర","ఓం నమశివాయ" నినాదాలతో రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాద స్వీకరణ చేశారు. శివభక్తి, విష్ణుభక్తి సంప్రదాయం చరిత్ర మేళవించిన ఈ రథోత్సవం రాయికల్ ప్రాంత ప్రజలకు అపూర్వ ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది ఈ ఆలయం గురించి వేల్పుల స్వామియాదవ్ మాట్లాడుతూ... ఇది ఒక రకమదేవి లకుమా దేవి నిర్మించబడిన ఆలయం అని 72 సంవత్సరాల క్రితం నిర్మించబడిన ఆలయం తురకల చేతిలో ఆలయం దెబ్బతిన్న ఆలయం ఆలయం ఆలయ మూల వీరాట్లు దెబ్బ తిన్నా,మళ్ళీ ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

# రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,
# వైస్ చైర్ పర్సన్‌శ్రీగా తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి






**రాయికల్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్,వైస్ చైర్ పర్సన్‌శ్రీగా తురగ సౌజన్య రాయికల్ మున్సిపాలిటీలో రాజకీయ ఉత్కంఠకు తెరపడింది.మున్సిపల్ చైర్మన్ పీఠానికి ఇద్దరు మాత్రమే నామినేషన్ దాఖలు.చేయగా భాజపా నుంచి కల్లెడ ధర్మపురిని కునరపు మానస ప్రతిపాదించగా తోపరపు ప్రశాంతి బలపరిచారు. బిఆర్ఎస్ నుండి తురగ సౌజన్య కట్కం రవీందర్, ను చైర్మన్ గా ప్రతిపాదన చేయగా ఎలిగేటి లతిక బల పరిచారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ సభ్యులతో పాటు స్వాతంత్ర అభ్యర్థి బత్తిని మహేశ్వరి నాగరాజు మద్దతు ఇవ్వడంతో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్నారు.రాయికల్ పురపాలిక చైర్మన్ గా కట్కం రవీందర్,వైస్ చైర్ పర్సన్ గా తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి ఎన్నికయ్యారు.పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి పురపాలక చైర్మెన్ గా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కౌన్సిలర్లకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రాయికల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ. రాయికల్ పట్టణ అభివృద్ధికి అందరితో సమన్వయంగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కౌన్సిలర్లు,పురపాలిక సిబ్బంది పాల్గొన్నారు.

# పెంబట్ల కోనపూర్ దుబ్బ రాజన్న
# దేవాలయంపై రాజకీయ రంగుల దాడి

**ఆలయాన్ని వేదిక చేసుకున్న పాలకఅధికారులా వైఖరి..**
**భక్తుల విశ్వాసాలపై దాడేనా.?**





**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రమైన దుబ్బ రాజేశ్వరస్వామి దేవాలయం ప్రస్తుతం తీవ్ర వివాదాలకు కేంద్రంగా మారింది.జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా అపారమైన ఖ్యాతి గడించిన ఈ దుబ్బరాజన్న దేవాలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్న తరుణంలో ఆలయ పవిత్రతను దెబ్బతీసేలా జరిగిన చర్యలు భక్తులను కలచివేస్తున్నాయి. జిల్లాలో అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయంపై భాగంలో కాంగ్రెస్ పార్టీ జెండా రంగులను తలపించే రంగులు వేయడం తీవ్ర అభ్యంతరకరంగా మారింది.ఇది యాదృచ్ఛికమా? లేక పాలకుల ప్రభావంతో అధికారులే ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యనా? అనే అనుమానాలు భక్తుల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి.మహాశివరాత్రి వంటి మహత్తర పర్వదినంలో,లక్షలాది భక్తులు దర్శనానికి తరలివచ్చే వేళ,దేవాలయాన్ని రాజకీయ సంకేతాల వేదికగా మార్చడం భక్తిరాజకీయాల మధ్య గీతను చెరిపేసే ప్రమాదకర ధోరణిగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దేవస్థానాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్న మౌలిక సూత్రాన్ని పాలకవర్గం, జిల్లా యంత్రాంగం విస్మరించాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ వ్యవహారం దేవస్థాన అధికారుల నిర్లక్ష్యాన్ని,అలాగే పాలకవర్గానికి అనుకూలంగా వ్యవహరించే అధికారుల వైఖరిని బట్టబయలు చేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా ఈ తరహా రంగుల మార్పులు జరిగాయా.?లేక అధికారులే కళ్లుమూసుకున్నారా.?అన్నదానిపై ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం లేదు.జిల్లా యంత్రాంగం మౌనం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది."దుబ్బ రాజన్న దేవాలయం దేవుడి ఆలయం,ఏ పార్టీ కార్యాలయం కాదు. ఆలయ గోపురంపై పార్టీ రంగులు కనిపించడం మా విశ్వాసాలపై దాడి,"అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఏమాత్రం సమర్థనీయం కాదని, తక్షణమే రంగులను తొలగించి ఆలయాన్ని సంప్రదాయ శైవ శైలికి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇది ఒక ఆలయానికి మాత్రమే సంబంధించిన విషయం కాదు. రాష్ట్రంలో పాలకులు మారితే దేవాలయాల రంగులూ మారతాయా.? అన్న ప్రమాదకర ప్రశ్నకు ఇది నిదర్శనంగా మారుతోంది.ఆలయాల పవిత్రతను కాపాడాల్సిన ప్రభుత్వమే,అధికార యంత్రాంగమే ఈ విధంగా వ్యవహరిస్తే,రేపు మరెన్ని పుణ్యక్షేత్రాలు రాజకీయ రంగుల్లో మునిగిపోతాయో అన్న భయం వ్యక్తమవుతోంది. ఇకనైనా దేవస్థాన అధికారులు, పాలకవర్గం,జిల్లా యంత్రాంగం స్పందించి దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయాన్ని రాజకీయ రంగుల నుంచి విముక్తం చేయాల్సిన బాధ్యతను నిర్వర్తించాలి..ఆలయాలు దేవుడి నివాసాలుఁడ రాజకీయాల ఆటస్థలాలు కావు అన్న సత్యాన్ని పాలకులు గుర్తించకపోతే, భక్తుల ఆగ్రహం మరింత తీవ్రమయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

## కల్లూరు మున్సిపాలిటీలో ప్రమాణస్వీకారం

**చైర్మన్,వైస్‌చైర్‌పర్సన్ ఎన్నిక పూర్తి**





**కల్లూరు,ఫిబ్రవరి16(సూర్యరేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు.ఖమ్మం జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఐపిటి,రైల్వే) ఎం.రాజేశ్వరి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు.తదుపరి మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్కులర్ నెం.201/ టీజిఎస్ఎస్ఈసి- యుఎల్ బి'ఎస్/2026 ప్రకారం తొలిసారి ఎన్నికైన 20 మండల కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎన్నికైన సభ్యులే తిరిగి సమావేశమై,మున్సిపల్ చైర్మన్,వైస్‌చైర్‌పర్సన్ పదవులకు ఎన్నికలు పూర్తి చేశారు.ఈ ప్రక్రియలో ధరావత్ మోహన్ తొలి చైర్మన్‌గా,శీలం కోటేశ్వరి వైస్‌చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గా రెడ్డి,మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు కనకగిరి శివాలయంలో మారుమోగిన శివనామం



**ఖమ్మం,ఫిబ్రవరి16(సూర్యరేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కనకగిరి శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఉదయం తెల్లవారుజామున 3 గంటల నుంచి భక్తులు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్వామివారి పంచలోహ విగ్రహాలతో కల్లూరు పురవీధులలో మేళ్ల తాళాలతో, కోలాటం నృత్యములతో టపాసులు పేలుస్తూ అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రావు,నూతన మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ కోటేశ్వరి,కౌన్సిలర్ గుడ్ల పుల్లారావు,ఉత్సవ పంచలోహ విగ్రహదాత,బొడ్డు శివకృష్ణ గంగాభవాని దంపతులు హ్యూమన్ రైట్స్ అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి,కర్నాటి అప్పిరెడ్డి,మార్త వెంకటేశ్వరరావు,బొల్లి గార్ల కృష్ణ,రవి,శీను,పూజారి,కర్రీ ఆవుల తిరుపతిరావు పాల్గొన్నారు.

## నేటి యువతకు క్రీడలు ఎంతో ముఖ్యం..

**అట్టహాసంగా యార్ గార్డెన్ లో బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు..**



**జల్ పల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** నేటి యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని,వారి మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతుందని టిపిసిసి సెక్రెటరీ యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు.మహేశ్వర నియోజకవర్గం బాలాపూర్ పరిధిలోని వైఏఆర్ కన్వెన్షన్ హాల్ లో సోమవారం యేలిమేటి రామ్ రెడ్డి మెమోరియల్ ఓపెన్ బాడీ బిల్డింగ్ అండ్ మెన్ ఫిజిక్స్ ఛాంపియన్షిప్ "మిస్టర్ తెలంగాణ ఐకాన్ క్లాసిక్ 2026"పోటీలను టీపీసీసీ సెక్రెటరీ యేలిమేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆదిభట్ల ఏసిపి ప్రదీప్ కుమార్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి సభ్యులు దేపభాస్కర్ రెడ్డి,బాలాపూర్ సిఐ సుధాకర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా యేలిమేటి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. నేటి యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు.క్రీడలతో యువతకు మానసిక ఉలాసం శారీరక దృఢత్వానికి క్రమశిక్షణకు ఉపయోగపడుతుందని దీంతో వారు ఉన్నత మార్గదర్శకాలను చేరుకుంటారని కొనియాడారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి,ఇలాంటి క్రీడల్లో రాణించి ప్రోత్సహించాలని కోరారు.క్రీడలను ప్రోత్సహించడం ద్వారా తమకు ఎంతో ఆనందం చేకూరుతుంద న్నారు.క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన యేలిమేటి అమరేందర్ రెడ్డిని అభినందించారు.అనంతరం క్రీడా పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రావు,గోవర్ధన్ రెడ్డి,వంగేటి లక్ష్మరెడ్డి, రఘునందన చారి,ఎర్ర జైహింద్,జంగయ్య,అహ్మద్ బామ్, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి శ్రీధర్,చలపతి రెడ్డి, భాను ప్రసాద్, రాజేష్ ఠాకూర్, ప్రభాకర్ రెడ్డి,శశిధర్ రెడ్డి,కృష్ణంరాజుగౌడ్ అరవింద్ గౌడ్,బాలరాజ్,బద్దం మల్లారెడ్డి,తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మహా శివరాత్రి వేడుకలు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**ఆ పరమేశ్వరుని కరుణ,కృప ప్రజలందరిపై ఉండాలని శ్రీప్రణవభక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నర్సింహ అన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు వివరించారు. రాజేంద్రనగర్ అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి వేడుకలు సోమవారం ముగిశాయి. అందులో భాగంగా పుష్పలంకరణ గణపతి, ఆంజనేయస్వామి పరమ శివుడు ఉమామహేశ్వరి అమ్మ వారి,నవగ్రహ దేవాలయ ప్రాంగణం మొత్తం పుష్పలంకరణ కన్నుల పండుగగా జరిగింది.సాయంత్రం 6గంటలకు ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అర్ధరాత్రి వరకు నిర్వహించారు. 40 వేల మంది భక్తులు ఉమామహేశ్వరి స్వామివార్ల దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. భానోదయ హైస్కూల్ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత శ్రీఆంజనేయ భజనమండలి కాశంబావుల,శ్రీ వాగ్దేవి భజనమండలి అమడాపూర్,సద్గురు సంకీర్తన భజన మండలి శంషాబాద్ నర్కుడ వారిచే తెల్లవారే వరకు జాగరణతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్,ఉపాధ్యక్షులు సనివెల్లి కృష్ణ,బర్ల మల్లారెడ్డి,కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్,కార్యదర్శులు కొండమీది హరినాథ్ రావుల గండయ్య ముఖ్యసలహాదారులు నారగూడెం మల్లారెడ్డి,కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వర్ రావు,మోంద్ర కొమురయ్య,మ్యాడం మధుసూదన్,ఎస్.జయానంద్ రెడ్డి,ప్రచార కార్యదర్శులు సాబాద విజయ్ కుమార్ సింగాపురం మహేశ్వర్ రెడ్డి మోంద్ర అయిలయ్య పెంటల సుధాకర్ రెడ్డి మ్యాడం రాము,కే.కిరణ్ చారి కాకులారం కృష్ణ చెట్టిగారి చిన్న నరేందర్ సులిగే వెంకటేష్ కాడెం నర్సింగ్ రావు కొంగళ్ల ప్రసాద్ ఎస్.బజరంగ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి,రావుల జగన్,సాబాధ ఆనంద్,సహదేవ రెడ్డి,సులిగే రమేష్,తుల్జగారి శ్రీరాములు ఎల్. వెంకటేష్,కైల రవీందర్ రెడ్డి,గొరిగి రాజు,బంగి శ్రీనివాస్,పాత్లావత్ రమేష్ నాయక్ మోంద్ర రాజు,యం.బాలసుబ్రమణ్యం యూ. శ్రీకాంత్ సోమవారం సురేందర్,తాటి రాజు సాబాధ సత్తయ్య పవన్ భారతి,బీట్కూరి హరినాథ్ పి.బాల్ రెడ్డి సులిగే అశోక్,బీట్కూరి శ్రీనివాస్ కాడెం సుధాకర్ నల్లింగ్ రమేష్ ఎన్.సోమనాథ్ రెడ్డి,బీట్కూరి సతీష్ ఆర్.రాజశేఖర్,ఎన్.విశ్వనాథ్ రెడ్డి,సులిగే మణికంఠ,హైదర్ గూడ యువజన కమిటీ సభ్యులు,హైదర్ గూడ,అత్తాపూర్ గ్రామ యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్రిక్తత నేపథ్యంలో పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం వాయిదా

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**
క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కోరం సభ్యులు సకాలంలో హాజరు కాకపోవడంతో మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారానికి పడింది.మొత్తం 22 వార్డులకు గాను ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికలలో బీఆర్ఎస్,సిపిఐ పార్టీల కూటమి అభ్యర్థులు 22స్థానాల్లో కలిసి పోటీ చేయగా బీఆర్ఎస్10 స్థానాలు,సిపిఐ 4స్థానాలు గెలుచుకొని మేజిక్ ఫిగర్ (12) దాటింది.అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం 7స్థానాలతో సరిపెట్టుకోగా కాంగ్రెస్ రెబల్ గా గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థి గుర్రం





శ్రీనివాస్,కాంగ్రెస్ కండువా కప్పుకోగా కాంగ్రెస్ బలం 8కి చేరింది.చైర్ పర్సన్ ఎన్నికల సందర్భంగా అధికార కాంగ్రెస్,బిఆర్ఎస్,సిపిఐ నాయకులు మున్సిపల్ కార్యాలయంకు బారి సంఖ్యలో చేరుకొని పోటాపోటీగా నినాదాలు చేస్తూ కార్యాలయంలోకి దూసుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సుమారు రెండు గంటల పాటు ఉద్రిక్తత నెలకొంది.చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ కోసం సోమవారం అధికారులు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు చేయగా సభ్యులు సకాలంలో హాజరు కాకపోవడంతో ఎన్నికల అధికారులు కోరం లేక సమావేశం మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి పనగంటి సతీష్ కుమార్ శర్మ ప్రకటించారు.

## రామగుండం మున్సిపల్ మేయర్ గా మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ గా పాతిపెల్లి ఎల్లయ్య ఎన్నిక










**రామగుండం,ఫిబ్రవరి16(సూర్యరేఖ)**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. సోమవారం జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ అధ్యక్షతన జరిగిన కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో రామగుండం మేయర్‌గా మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్‌గా పాతిపెల్లి ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌కు చెందిన 38మంది కార్పొరేటర్లతో పాటు, ఇద్దరు బీఆర్ఎస్,ఒకరు బీజేపీ,ఒకరు సీపీఐ,ఒకరు స్వతంత్ర అభ్యర్థితో పాటు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు.కాగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన 11మంది కార్పొరేటర్లు ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అనంతరం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...పాలకవర్గ సభ్యులందరి సహకారంతో రామగుండం కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని,ప్రజల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌కు గూడెం మహిపాల్ రెడ్డి గట్టి షాక్

**హైదరాబాద్ :** పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు గట్టి షాక్ ఇచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేగా కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయన బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేశారు. ముఖ్యంగా ఇస్నాపూర్‌లో తన ఎక్స్ అఫీషియో ఓటుతో బీఆర్ఎస్ చైర్మన్‌ను గెలిపించుకున్న అనంతరం, తనదైన శైలిలో బుల్లెట్ దిగిందా లేదా? అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. బీఆర్ఎస్ తరపున మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధి పేరుతో 2024 జూలైలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆ సమయంలో ఆయనపై ఈడీ దాడులు జరిగాయి. పలు రకాల సమస్యలు రావడంతో ఆయన పార్టీ మారారు. మొదట్లో బీజేపీలో చేరుతారన్న ప్రచారం జరిగినా చివరికి కాంగ్రెస్ లోనే చేరారు. అయితే కాంగ్రెస్‌లో చేరి తాను పెద్ద తప్పటడుగు వేశానని, ఆ పార్టీ వల్ల తనకు లేదా నియోజకవర్గానికి వెంట్రుక వాసి కూడా ప్రయోజనం కలగలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు గుర్తింపునిచ్చింది గులాబీ జెండానేనని ఆయన బహిరంగంగానే ప్రకటించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపించడానికి ఆయన ప్రచారం చేశారు.. పని చేశారు కానీ.. ఆ పార్టీలో మళ్లీ అధికారికంగా చేరలేదు. మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని మొదటి నుంచి స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేతలు కాటా శ్రీనివాస్ గౌడ్ , నీలం మధు ముదిరాజ్ మొదటి నుంచీ వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి, అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేదని రగడ చేయడం వంటి ఘటనలు ఆయనపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేశాయి. ఈ వర్గపోరు కారణంగానే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో ఇమడలేక తిరిగి బీఆర్ఎస్ బాట పట్టారు. మహిపాల్ రెడ్డి సోదరుడు ఇప్పటికే బీఆర్ఎస్‌లో చేరడం, స్వయంగా ఎమ్మెల్యేనే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునివ్వడం వంటి పరిణామాలు ఆయన పునరాగమనాన్ని సూచిస్తున్నాయి.

## సంత్ సేవాలాల్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్



**జల్ పల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా జల్ పల్లి, సబితా ఇంద్రారెడ్డికాలనీలో నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవాలలో జల్ పల్లి మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్,జల్ పల్లి బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ...బంజారాల కోసం సేవాలాల్ మహారాజ్ అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. బంజారాల సంస్కృతికి, ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ హితబోధ చేశారని తెలిపారు. బంజారాలు ఆయన ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం,సిద్ధార్థ, బిఆర్ఎస్ నాయకులు సబితా ఇంద్రారెడ్డికాలనీ ప్రజలు,బంజారాలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడి పని చేయాలి..

**బిజెపిలో చేరిన శ్రీరామ కాలనీ ప్రజలు..**



**జల్ పల్లి,ఫిబ్రవరి16(సూర్యరేఖ)** బిజెపిలో చేరిన ప్రతి కార్యకర్త పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి ఆధ్వర్యంలో శ్రీరామ కాలనీకి చెందిన పలువురు అందేలా శ్రీరాములు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అందేలా శ్రీరాములు మాట్లాడుతూ...పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. కష్టపడి పని చేసిన వారికి పార్టీలో సముచిత న్యాయం ఉంటుందని తెలిపారు. అనంతరం షేర్ సింగ్ యోగి మాట్లాడుతూ...శ్రీరామ కాలనీలో పర్యటించాలని కోరారు. కాలనీలో డ్రైనేజీ రోడ్ల వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. స్పందించిన శ్రీరాములు త్వరలోనే శ్రీరామకాలనీలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ముదిరాజ్, వేణుగోపాల్ చారి,విజయ్,అనిల్ కుమార్,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## కనుల పండుగ దుర్గామాత జాతర ఉత్సవాలు..




**శివంపేట,ఫిబ్రవరి16 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రోజులపాటు ఘనంగా దుర్గామాత ఉత్సవాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుర్గామాత జాతరకు పరిసర గ్రామాల నుంచి కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. జాతరలో భాగంగా పోతరాజుల విన్యాసము, మహిళలు తీసిన బోనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగం

**రుద్రవరం :** మండలంలోని చిలకలూరు గ్రామంలో పంట ప్రయోగం కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. సోమవారం వ్యవసాయ అధికారి సుమతిఆధ్వర్యంలో శనగ పంటలో 5x5 మీటర్లు విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి మాట్లాడుతు చిలకలూరు గ్రామం లో గోపాల్ రెడ్డి పొలం లో 5x5 మీటర్ల వ్యాసార్థం లో పంట కోత ప్రయోగం చేయగా 3.150 కెజిలు రావడం జరిగిందని తెలిపారు .ఈ లెక్కన ఒక ఎకరాకు సరాసరి 5 నుండి 6 క్వింటల్లా దిగుబడి వస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రాణదాతలకు ఘన సన్మానం

**ఆళ్లగడ్డ :** ప్రాణాలకు తెగించి 36 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సాహస యోధులు మెహరాజ్, సమీర్ లను ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష ఘనంగా సన్మానించారు. ఈరోజు సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్ట వద్ద గల బహిరంగ ప్రదేశంలో ప్రజాసంఘాలు కుల సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు సిరివెళ్ల మండల కేంద్రంలో గల ప్రముఖుల సమక్షంలో మెహరాజ్ సమీర్లను పూలమాలలతో ఘనంగా సన్మానించి వారు చేసిన సాహసాన్ని సభకు వివరించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ ప్రమాదాలనేటివి అనుకోకుండా ఊహించకుండా హఠాత్తుగా జరుగుతాయని అయితే ఆరోజు బస్సు ప్రమాదం జరిగిన సమయంలో ఒకపక్క బస్సు తగలబెడుతూ భయత్పాతాన్ని కలిగిస్తున్న తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యువకులు ఇరువురు బస్సు అద్దాలను పగలగొట్టి మంటలు చెలరేగుతున్నప్పటికీ 36 మంది ప్రయాణికులను కాపాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అందరిలాగే వారు కూడా మాకెందుకులే అంటూ దూరం నుంచి చూస్తూ నిలబడి ఉంటే ఈరోజు 36 మంది ప్రాణాలు గాలిలో ఉండేవని తమ ప్రాణాలను సైతం లెక్కచేయక అర్థరాత్రి సమయంలో బస్సు అద్దాలను పగలగొట్టి ప్రయాణికులను కాపాడి పదిమందికి ఇరువురు యువకులు ఆదర్శంగా నిలిచారన్నారు. అయితే ప్రభుత్వం మీరు త్యాగాలను మీరు సాహసాన్ని గుర్తించలేదన్న బాధ తనకు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



# 24 గంటలు కనిపించడం ఇష్టం లేదు

కొంతమంది సెలబ్రిటీలు ఎప్పుడూ వార్తల్లో ఉండాలనుకుంటారు. ఏదో ఒకరకంగా తమ గురించే మాట్లాడుకోవాలని, అందరి నోళ్లలో నానుతూ ఉండాలని తహతహలాడతారు.అలా పబ్లిసిటీ కోసం పీఆర్ టీమ్‌లను పెట్టుకుంటారు. కానీ తనకు అలాంటివేవీ ఇష్టం లేదని, పీఆర్ టీమ్ అసలే లేదని చెప్తోంది హీరోయిన్ శోభిత ధూళిపాళ. తాజాగా ఓ ఇంటర్వ్యూలో శోభిత మాట్లాడుతూ.. గతంలో నేను పీఆర్ ఏజెన్సీలతో పని చేశాను. కానీ, నా వ్యక్తిత్వానికి ఆ పద్ధతులు సెట్ అవవు అని అర్థమైంది. 24 గంటలు అందరికీ కనిపించాలి, అందరూ నాకోసం మాట్లాడుకోవాలి అని నేను అనుకోవడం లేదు. అది నాకు ఏమాత్రం ఉపయోగపడదు, దానిపై నాకు ఆసక్తి అసలే లేదు. నాకు పీఆర్ లేదు, కానీ కొందరికి అది బానే పని చేస్తుంది. నేను సినీ బ్యాక్‌గ్రౌండ్ నుంచి రాలేదు, నాది ముంబై కూడా కాదు. వైజాగ్ నుంచి వచ్చి ఇండస్ట్రీలో అడుగుపెట్టిన నేను ఒక్కొక్కటిగా నేర్చుకుంటూ ముందుకు సాగాను. నాకు ఏం కావాలి? ఏం వద్దనే విషయాలపై క్లారిటీ ఉంది. రూల్స్‌తో సంబంధం లేకుండా నా దారిలో వెళ్లడమే నాకిష్టం. జనాలకు ఏదిష్టం, వాళ్లేం కోరుకుంటున్నారు? అనేది నాకు తెలియదు. కానీ నా గురించి నాకు బాగా తెలుసు అని చెప్పుకొచ్చింది. శోభిత ధూళిపాళ తెలుగమ్మాయే అయినప్పటికీ బాలీవుడ్‌లో ఎక్కువ పాపులర్ అయింది. గూఢచారి, మేజర్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు సైతం దగ్గరైంది. ఇటీవలే చీకటిలో సినిమాతో మరోసారి అలరించింది



## ఆ వీడియో నా జీవితాన్నే మార్చేసింది

సినిమా ఇండస్ట్రీలోకి కొంతమంది కుటుంబ అంగీకారంతో వస్తే, మరి కొంతమంది మాత్రం సినిమాపై ప్యాషన్ ఉండి, కుటుంబం దానిని వ్యతిరేకించిన వారి నుండి దూరమై పరిశ్రమలోకి వస్తుంటారు.కుటుంబానికి ఇష్టం లేకపోయినా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ప్రస్తుతం తనకంటూ ఒక గుర్తింపు ఏర్పరచుకున్న ముద్దుగుమ్మలలో ఇనయా సుల్తానా ఒకరు. ఈ బ్యూటీ తెలుగు బిగ్ బాస్ కార్యక్రమంలో పార్టిసిపేట్ చేసింది. దీని ద్వారా ఈ నటి బుల్లితెర ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. ఆ తర్వాత ఈమె పలు టీవీ షోలలో కూడా పార్టిసిపేట్ చేసింది. అలాగే కొన్ని సినిమాల్లో కూడా నటించింది. తాజాగా ఇనయా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఈ నటి తనకు ఒక వీడియో ద్వారా అనేక కష్టాలు ఎదురయ్యాయని, ఆఖరికి దానివల్ల కుటుంబం మొత్తానికే దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేసింది. తాజాగా ఇనయా సుల్తానా మాట్లాడుతూ... "నేను పుట్టినరోజు వేడుకల్లో రామ్ గోపాల్ వర్మ గారితో కలిసి డాన్స్ చేశాను. ఆ వీడియో అంతలా వైరల్ అవుతుందని నేను అనుకోలేదు. తీరా చూస్తే ఆ తర్వాత ఆ వీడియో చాలా వైరల్ గా మారింది. దాని ప్రభావం నాపై చాలా గట్టిగా పడింది. వీడియో వైరల్ అయిన తర్వాత నా కుటుంబం నన్ను దూరం పెట్టింది. ఆ తర్వాత నా కుటుంబం మాత్రమే కాకుండా నా బంధువులు కూడా నన్ను దూరం పెట్టడం మొదలుపెట్టారు" అని ఆమె చెప్పింది.

## ఇప్పటికి 2000 ఫోక్ సాంగ్స్ చేశాను



ఫోక్ సాంగ్స్ తో మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో జాను లిరి ఒకరు. ఈమె చాలా సంవత్సరాల నుండి ఫోక్ సాంగ్స్ లో నటిస్తూ వస్తుంది. ప్రైవేట్ సాంగ్స్ తో మంచి క్రేజ్ను సంపాదించుకున్న ఈమె ప్రస్తుతం వరుస పెట్టి ఫోక్ సాంగ్స్ చేయడమే కాకుండా టీవీ షోలలో కూడా పాల్గొంటుంది. టీవీ షోల ద్వారా ఈమె తన పాపులారిటీని మరింతగా పెంచుకుంది. అలాగే టెలివిజన్ షోల ద్వారా ఈమె బుల్లితెర అభిమానులను కూడా సంపాదించుకుంది.తాజాగా జాను ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. అందులో ఆమె తనకు సంబంధించిన కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను తెలియజేసింది. తాజాగా జాను మాట్లాడుతూ... నేను చాలా కాలం నుండి ప్రైవేట్ సాంగ్స్ చేస్తున్నాను. ఇప్పటివరకు నేను దాదాపు 2000 వరకు ఫోక్ సాంగ్స్ చేశాను. కొత్తగా కెరియర్ ప్రారంభించిన సమయంలో ఈవెంట్ కు వెళ్ళినట్లయితే ఒక్కో ఈవెంట్ కు 1000 లేదా 1500 రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుతం ఒక్కో సాంగ్ కి 20,000 నుండి 50 వేల వరకు తీసుకుంటున్నట్లు ఆమె వెల్లడించింది. ఈ మధ్యకాలంలో అనేకమంది ఫోక్ డాన్సర్స్ సోషల్ మీడియా ద్వారా మంచి గుర్తింపును సంపాదించుకుంటున్నారు. చాలామందితో పోలిస్తే జాను ఫోక్ డాన్సర్ల విషయంలో చాలా ముందు వరుసలో ఉంది. ఈమె సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్గా ఉంటూ వస్తుంది. సోషల్ మీడియాలో కూడా జానుకి చాలామంది ఫాలోవర్స్ ఉన్నారు.



# కోట్లు ఖర్చుపెట్టినా నాకు ఇంత పబ్లిసిటీ వచ్చేది కాదు

టాలీవుడ్ 'సీతమ్మ'గా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మృణాల్ ఠాకూర్ పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. తనపై వస్తున్న పెళ్లి పుకార్లకు మృణాల్ ఇచ్చిన అదిరిపోయే కౌంటర్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సాధారణంగా సెలబ్రిటీలపై పుకార్లు వస్తే వారు అసహనం వ్యక్తం చేస్తారు, కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం చాలా వెరైటీగా స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. గత కొన్ని రోజులుగా కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌తో మృణాల్ ప్రేమలో ఉందని, త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు జోరుగా ప్రచారమవుతున్నాయి. ఈ పుకార్లపై మృణాల్ ఇప్పటికే స్పందించినప్పటికీ పుకార్లకు చెక్ పడటం లేదు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ మరోసారి తన వ్యక్తిగత జీవితంపై పుకార్లు సృష్టిస్తూ ట్రోల్ చేస్తున్న వారికి అదిరిపోయే కౌంటర్ ఇచ్చింది. తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ప్రచారాల గురించి మృణాల్ మాట్లాడుతూ.. 'నా గురించి జరుగుతున్న ఈ ప్రచారం చూసి నేను అస్సలు విసుగు పడటం లేదు. నిజానికి నేను కోట్లు ఖర్చు పెట్టి ఒక పీఆర్ టీమ్‌ను పెట్టుకున్నా నాకు ఇంత పబ్లిసిటీ వచ్చేది కాదు. అందుకే నా గురించి ఇలాంటి తప్పుడు వార్తలు రాస్తున్న వారందరికీ పెద్ద థ్యాంక్స్ చెబుతున్నాను" అని సెటైరికల్‌గా సమాధానమిచ్చింది. పుకార్లు సృష్టించే వారికే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చినట్లుగా ఆమె చేసిన వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. పెళ్లి గురించి ఇంట్లో ఒత్తిడి ఉందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. "మా కుటుంబ సభ్యులు కూడా నన్ను నిత్యం పెళ్లి చేసుకోమని, లైఫ్‌లో సెటిల్ అవ్వమని అడుగుతుంటారు. కానీ ఒక నటిగా కెరీర్‌ను బ్యాలెన్స్ చేయడం ఎంత కష్టమో వారికి తెలుసు. ముఖ్యంగా సౌత్ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో నటించడం మామూలు విషయం కాదు.



## విశ్వక్ సేన్‌కి దెబ్బ మీద దెబ్బ.. అసలేమైంది?

గత కొన్నేళ్లుగా చూసుకుంటే తెలుగు మిడ్ రేంజ్ హీరోలకు ఎప్పటికప్పుడు డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ప్రేక్షకుల పల్స్ వీళ్లు అర్థం చేసుకోలేకపోతున్నారా? సరైన స్టోరీలని ఎంపిక చేసుకోలేకపోతున్నారా? తెలియట్లేదు గానీ చేసిన సినిమాలు చేసినట్లు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలవుతున్నాయి. ఒకవేళ సక్సెస్ అయినా సరే కలెక్షన్స్ పెద్దగా రావడం లేదు. దీనికి లేటెస్ట్ ఉదాహరణ విశ్వక్ సేన్. వరసపెట్టి మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఇంతకీ తప్పు ఎక్కడ జరుగుతోంది? 'ఈ నగరానికి ఏమైంది?', 'ఫలక్‌నుమా దాస్', 'హిట్' లాంటి సినిమాలతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న విశ్వక్ సేన్.. తర్వాత చేసిన 'అశోకవనంలో అర్జున కల్యాణం'తో నటుడిగా ఆకట్టుకున్నాడు. కానీ గత రెండు మూడేళ్లుగా చూసుకుంటే కెరీర్ ఏ మాత్రం ఆశజనకంగా లేదు. 2024లో ఏకంగా మూడు చిత్రాలతో వస్తే.. వాటిలో 'గామి' ప్రయోగాత్మక చిత్రం కావడంతో జనాలకు సరిగా రీచ్ కాలేదు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఓ మాదిరి రెస్పాన్స్ అందుకుంటే.. 'మెకానిక్ రాకీ' ఘోరంగా దెబ్బతింది. గతేడాది ఇదే టైంకి వచ్చిన 'లైలా' అయితే అల్ట్రా డిజాస్టర్. దీంతో ఏడాది గ్యాప్ తీసుకుని 'జాతిరత్నాలు' దర్శకుడు అనుదీప్‌తో కలిసి 'ఫంకీ' చేశాడు. ఇదీ ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర ఫెయిలైంది. ఒకప్పటితో పోలిస్తే విశ్వక్ సేన్ యాటిట్యూడ్ ఎలా తగ్గిపోయిందో.. బాక్సాఫీస్ దగ్గర అతడి సినిమాలకు ఓపెనింగ్ కలెక్షన్స్ కూడా అలానే తగ్గిపోతూ వస్తున్నాయి. ఓ రకంగా చూస్తే ఇది డేంజర్ బెల్స్ అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఇతడి చేతిలో 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్, దర్శకుడిగా చేస్తున్న 'కల్ట్' ఉన్నాయి. ఈ రెండింటితోనైనా విశ్వక్.. బలమైన కంబ్యాక్ ఇవ్వాల్సి ఉంటుంది. లేదంటే మాత్రం రేసులో వెనకబడిపోవడం గ్యారంటీ. విశ్వక్ సేన్ మాత్రమే కాదు టాలీవుడ్‌లో చాలామంది మిడ్ రేంజ్ హీరోల కెరీర్ దాదాపు ఇలానే ఉంది. గోపీచంద్, రవితేజ లాంటి హీరోల మార్కెట్ ఇప్పటికే చాలా పడిపోయింది. వీళ్లు సినిమాలైతే చేస్తున్నారు గానీ అటు కంటెంట్ పరంగా ఇటు మార్కెట్ పరంగా రెండూ వర్కౌట్ కావట్లేదు. వసూళ్లు కూడా పెద్దగా రావట్లేదు. సాయిధరమ్ తేజ్, సుధీర్ బాబు, శర్వానంద్, అల్లరి నరేశ్, నితిన్, వరుణ్ తేజ్, రామ్ పోతినేని లాంటి హీరోల పరిస్థితీ దాదాపు ఇంతే. పైన చెప్పిన హీరోలు.. తాము అసలు ఎలాంటి సినిమాలు చేస్తే ప్రేక్షకులు చూస్తారో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. అప్పుడో ఇప్పుడో అన్నట్లు వస్తున్నారు. కానీ సక్సెస్ అందుకోలేకపోతున్నారు. వీళ్లు కాకుండా ఉన్న మిగతా మిడ్, చిన్న రేంజ్ హీరోల పరిస్థితి అయితే అంతకంటే దారుణంగా ఉంది. ఇవన్నీ చూస్తుంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఇంకెంత ఘోరంగా ఉండబోతుందో ఏంటో అనిపిస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,